APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్
# వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్
తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 71 | ఆగస్టు 02 ఆదివారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## అంత్యక్రియల్లో అవకతవకలు.. నిర్వాహకుడికి 20 ఏళ్ల జైలు..

బ్రిటన్‌లో అంత్యక్రియల పేరుతో వందలాది కుటుంబాలను మోసం చేసిన నిర్వాహకుడు రాబర్ట్ బుష్‌కు కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. మృతదేహాలను సక్రమంగా ఖననం చేయకపోవడం, కొంతమందికి అస్థికలు మార్చి ఇవ్వడం వంటి దారుణాలకు రాబర్ట్ బుష్ పాల్పడినట్లు కోర్టు తేల్చింది 2024లో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బుష్ సెలవులో ఉండగా అక్కడ పనిచేసిన ఓ ఉద్యోగి సమాచారం ఇవ్వడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఆ సమయంలో అక్కడ 35 మృతదేహాలను నిర్లక్ష్యంగా వదిలేసినట్టు గుర్తించారు. వాటిలో కొన్ని కుళ్లిపోయిన స్థితిలో ఉన్నాయి. ఒక శిశువు మృతదేహాన్ని కాగితపు సంచిలో ఉంచారు. ఆ శిశువు తల్లిదండ్రులకు వేరొకరి అస్థికలను ఇచ్చినట్లు దర్యాప్తులో బయటపడింది పోలీసులు రాబర్ట్ బుష్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. రాబర్ట్ బుష్ చర్యలను కోర్టు ఘోరమైన నమ్మక ద్రోహాలుగా అభివర్ణించింది. బాధిత కుటుంబాలకు జరిగిన మానసిక వేదనను మాటల్లో చెప్పలేమని వ్యాఖ్యానించింది. అతడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

## అణుబాంబు విస్ఫోటనం.. కొత్త లోహాన్ని గుర్తించిన శాస్త్రవేత్తలు..

న్యూఢిల్లీ: జపాన్‌లోని హిరోషిమాపై 1945లో జరిగిన అణుబాంబు దాడి మానవ చరిత్రలోనే అత్యంత విషాదకరమైన ఘటనగా నిలిచింది. యుద్ధం నేపథ్యంలో హిరోషిమాపై అమెరికా ఈ దాడికి పాల్పడింది. అయితే, దాడి జరిగిన ఏళ్ల తర్వాత శాస్త్రవేత్తలు తాజాగా ఓ సంచలన విషయాన్ని కనిపెట్టారు. అణుబాంబు పేలుడుతో ఇప్పటివరకు భూమిపై సహజంగా కనిపించని ఓ కొత్త లోహ మిశ్రమాన్ని గుర్తించారు. అణు విస్ఫోటన సమయంలో ఏర్పడిన తీవ్ర పరిస్థితులు కొత్త రకాల పదార్థాల సృష్టికి దారితీస్తాయని ఈ ఆవిష్కరణ నిరూపించిందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. పరిశోధనలో భాగంగా హిరోషిమా బే ప్రాంతంలోని ఇసుకలో భద్రపరిచిన చిన్న చిన్న గాజు బిందువులను (హిరోషిమైట్స్) శాస్త్రవేత్తలు పరిశీలించారు. అణుబాంబు పేలుడు సమయంలో భవనాలు, లోహాలు, నేల, గాజు, నీరు సుమారు 12 వేల డిగ్రీల ఫారెన్‌హీట్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతల్లో ఆవిరైపోయాయి. ఆ తర్వాత క్షణాల్లోనే చల్లబడటం వల్ల ఈ అవశేషాలు ఏర్పడ్డాయని పరిశోధకులు తెలిపారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఉత్తరాంధ్రకు మణిహారం: చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ విమానయాన రంగంలో నవశకం మొదలు కాబోతోంది.. విజయనగరం జిల్లా భోగాపురం అల్లూరి సీతా రామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం మరికొన్ని గంటల్లో ప్రారంభానికి సిద్ధమైంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో ఉత్తరాంధ్రలో విమానయాన వసతులు, పర్యాటకం, వాణిజ్యం సహా ఆయా రంగాల్లో అభివృద్ధికి బీజం పడింది. 50 ఏళ్లకు అవసరమైన మౌలిక వసతుల్ని ఈ విమానాశ్రయంలో కల్పించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు దేశీయ, అంతర్జాతీయ విమానాల రాకపోకలతో దేశ, విదేశాలతో అనుసంధానం మెరుగుపడుతుంది.




### ఉత్తరాంధ్రలో సరికొత్త చరిత్రకు నాంది పలికాం: సీఎం చంద్రబాబు

భోగాపురం ఎయిర్‌పోర్టు.. ఉత్తరాంధ్రకు మణిహారమన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయని.. కొత్త చరిత్రకు నాంది పడిందన్నారు. భూములిచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నాను అన్నారు. ఏపీ అభివృద్ధిని అడ్డుకునేందుకు చాలా మంది ప్రయత్నించారని.. ఉత్తరాంధ్రను అవహేళన చేసినవారు.. అడ్రస్ లేకుండా పోయే పరిస్థితికి వచ్చారన్నారు. వాటిని అధిగమించి ఎయిర్‌పోర్టు నిర్మించుకోవడం అందరికీ గర్వకారణమన్నారు.

### ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ సరికొత్త అధ్యాయం: డిప్యకూటీ సీఎం పవన్ కళ్యాణ్

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్‌పోర్టు సరికొత్త అధ్యాయమన్నారు డిప్యూట సీఎం పవన్ కళ్యాణ్. దేశాన్ని ప్రగతి పథంలో వేగంగా నడిపిస్తోన్న నేత.. మోదీ అంటూ ప్రశంసించారు. ప్రధాని మోదీ 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను మోదీ సాకారం చేస్తున్నారని.. ఈ దేశాన్ని వికసిత్ భారత్ దిశగా నడిపిస్తున్నారన్నారు. చంద్రబాబు మార్గదర్శకత్వంలో ఏపీ.. అగ్రగామి రాష్ట్రంగా మారబోతోందన్నారు.

### ఎర్రబస్సు రాదన్న చోటుకి ఎయిర్‌పోర్టు వచ్చింది: మంత్రి లోకేష్

ప్రధాని నరేంద్ర మోదీ ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు ఇచ్చారన్నారు మంత్రి నారా లోకేష్. ఎర్ర బస్సు రాదన్న చోట.. ఎయిర్‌పోర్టు వచ్చిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి పేరు పెట్టడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధికి ప్రధాని పూర్తి సహకారం అందిస్తున్నారని.. ఈ ఎయిర్‌పోర్టుకు ఏపీ పవర్ ఇంజిన్‌గా మారబోతోందన్నారు. శరవేగంగా విమానాశ్రయాన్ని నిర్మించిన జీఎంఆర్ సంస్థకు అభినందనలు తెలిపారు.

### భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఆంధ్రప్రదేశ్‌కు ఉత్తర ద్వారం: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

ఉత్తరాంధ్ర ప్రజలకు భోగాపురం ఎయిర్‌పోర్టు సింహద్వారమన్నారు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు. యుగానికి ఒక్కసారి జరిగే కార్యక్రమం ఇదేనని.. భోగాపురం ఎయిర్‌పోర్టుతో ప్రపంచం చూపు ఉత్తరాంధ్ర వైపు చూస్తుందన్నారు. ఎర్ర బస్సు కూడా తిరగని ప్రాంతానికి ఎయిర్‌పోర్ట అవసరమా అని హేళన చేశారని.. ఇప్పుడు ఎంతోమంది యువతకు ఉద్యోగ అవకాశాలు పెరగబోతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఈ ఎయిర్‌పోర్ట్ ఉత్తర ద్వారంలా మారిందన్నారు.

### ఉత్తరాంధ్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన రోజు: కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ

నవ్యాంధ్ర ప్రయాణంలో ఇదొక కీలక మైలురాయన్నారు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ. భోగాపురం ఎయిర్‌పోర్టుతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని.. ఉత్తరాంధ్రను సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన రోజన్నారు. ఏపీ అభివృద్ధిని ప్రధాని మోదీ తన భుజాలపై ఎత్తుకున్నారని.. ఉత్తరాంధ్ర ఉత్పత్తులను ఇకపై నేరుగా విదేశాలకు ఎగుమతి చేయొచ్చన్నారు. మోదీ వచ్చాక విమానాశ్రయాల సంఖ్య 160కి పైగా పెరిగిందన్నారు.

### భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రధానితో పాటుగా గవర్నర్ జస్టిస్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేషే, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, గోవా గవర్నర్ అశోక్‌గజపతిరాజు, కేంద్ర సహాయ మంత్రులు మురళీధర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జీఎంఆర్ గ్రూపు ఛైర్మన్ జి.మల్లిఖార్జునరావు, జీఎం ఆర్ గ్రూపు బిజినెస్ ఛైర్మన్ జీబీఎస్ రాజులు ఉన్నారు. అనంతరం టెర్మినల్ భవనం ఆధునిక సదుపాయాలను పరిశీలించారు. విమానాశ్రయంలో ప్రత్యేకతలను ప్రధాని మోదీకి జీఎంఆర్ సంస్థ ప్రతినిధులు వివరించారు.

## దేశాన్ని వికసిత్ భారత్ దిశగా నడిపిస్తున్న నేత మోదీ

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

విజయనగరం : 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సాకారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. శనివారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంలో పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. భారత్‌ను ప్రగతి పథంలో వేగంగా నడిపిస్తున్న నేత ప్రధాని మోదీ అని తెలిపారు. దేశాన్ని మోదీ వికసిత్ భారత్ దిశగా నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్న నేత మోదీ అని కొనియాడారు. తనను దూషించినవారిని కూడా క్షమించే గుణం మోదీది అని చెప్పుకొచ్చారు. తెలుగుజాతి ఎవరికీ తలవంచదని అల్లూరి గర్జించారని డిప్యూటీ సీఎం అన్నారు. చంద్రబాబు మార్గదర్శకత్వంలో అగ్రగామిగా ఏపీ మారుతోందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ సరికొత్త అధ్యాయమని వెల్లడించారు. దేశ ప్రగతికి మౌలిక వసతుల కల్పనే కీలకమని ప్రధాని మోదీకి తెలుసన్నారు. రైల్వే జోన్ ఇచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## ఏపీకి ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారు: సీఎం చంద్రబాబు

విజయనగరం జిల్లా, : భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభంతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు వ్యాఖ్యానించారు. కష్టాల్లో ఉన్న ఏపీకి ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారని కొనియాడారు. రాజధాని అమరావతికి నిధులు ఇచ్చి ప్రధాని అండగా నిలిచారని ఉద్ఘాటించారు. పోలవరం, రైల్వేజోన్, విశాఖ ఉక్కును మోదీ కాపాడారని ప్రశంసించారు. ఎయిర్‌పోర్ట్‌కు భూములు ఇచ్చిన రైతులకు పాదాభివందనాలు చేస్తున్నానని పేర్కొన్నారు. ఏపీని పునర్‌నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. చేస్తున్నామని స్పష్టం చేశారు. శనివారం భోగాపురం ఎయిర్ పోర్టును ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ ప్రాంతానికి ఎర్రబస్సు కూడా రాదని కొందరు హేళన చేశారని సీఎం విమర్శించారు. అవహేళన చేసినవారు అడ్రస్ లేకుండా పోయారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో సరికొత్త చరిత్రకు నాంది పలికామని ఉద్ఘాటించారు. గూగుల్, స్టీల్ కంపెనీలతోపాటు చాలా సంస్థలు వచ్చాయని వివరించారు. ఉత్తరాంధ్ర దశ, దిశ మారబోతున్నాయని వెల్లడించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని చూశామని పేర్కొన్నారు.

# ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్దకు నో ఎంట్రీ



హాజీపూర్(కరీంనగర్): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో హాజీపూర్ మండలంలోని గుడిపేట సమీపంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తిస్థాయి లో నిండి జలకళను సంతరించుకుంది. ప్రాజెక్టు అందాలను వీక్షించి ఆనందించాలనుకునే సందర్శకులకు మాత్రం నిరాశే ఎదురవుతోంది. గేట్ల ఎత్తివేత నేపథ్యంలో ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వెళ్లే మార్గంలో గుడిపేట చేపల మార్కెట్ వద్ద పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి ఎవరినీ అనుమతించడంలేదు. దీంతో ప్రాజెక్టు చూసేందుకు వచ్చిన సందర్శకులు అసహనంతో వెనుదిరిగి పోతున్నారు. దీంతో స్థానికులు పర్యాటకులు పోలీసులు, నీటిపారుదల శాఖల తీరుపై మండిపడుతున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం అనంతరం అవతలి వైపున ఉన్న పెద్దపల్లి జిల్లాకు చిన్న వాహనాల రాకపోకలకు అనుమతులు ఇవ్వడంతో ఈ మార్గం ద్వారా ప్రతి రోజు వందలాది మంది ప్రయాణిస్తున్నారు. రామగుండంలోని ఎన్టీపీసీకి విధులకు హాజరయ్యే ఉద్యోగులు కూడా ఈ మార్గాన్నే ఎక్కువగా వినిగియోస్తుంటారు. పెద్దపల్లి జల్లాలో పనిచేసే కూలీలు, ఇతర కార్మికులు సైతం నిత్యం ఈ ప్రాజెక్టు మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. పాలవ్యాపారులు కూడా ప్రతిరోజు పదుల సంఖ్యలో మంచిర్యాల జల్లా కేంద్రానికి ఈమార్గం ద్వారానే వెళ్తుంటారు. ప్రస్తుతం ప్రాజెక్టు పైకి వెళ్లేందుకు ఆంక్షలు విధించడంతో వీరంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ క్రెడిట్ చంద్రబాబు, జగన్‌ది కాదట..




విజయనగరం జిల్లా భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ వేళ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో క్రెడిట్ వార్ నడుస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్ క్రెడిట్ ఎవరిదనే చర్చ జరుగుతోంది. వైఎస్సార్‌సీపీ హయాంలో భూసేకరణ, అనుమతులు వచ్చి పనులు జరిగాయని మాజీ సీఎం జగన్ అంటున్నారు. టీడీపీ హయాంలో శంకుస్థాపన, భూసేకరణ చేశామని.. కూటమి ప్రభుత్వం వచ్చిన పనులు వేగవంతం చేసి రెండేళ్లలో పూర్తి చేశామని చంద్రబాబు అంటున్నారు. ఈ క్రెడిట్ వార్‌పై ఏపీ రిటైర్డ్ ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావు ఆసక్తికరంగా స్పందించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ క్రెడిట్ చంద్రబాబు, జగన్‌లది కాదంటూ ఆసక్తికర ట్వీట్ చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్క్రెడిట్ ఎవరిది?.. కొట్టుకోవడం ఆపాలన్నారు ఏబీ వెంకటేశ్వరరావు. ఈ క్రెడిట్ వాళ్లది కాదని.. క్రెడిట్ జీఎంఆర్‌ది. వాస్తవాలు ఇవే అంటూ ట్వీట్ చేశారు. అవసరమైనదానికంటే చాలా ఎక్కువగా 5000 ఎకరాలకు భూసేకరణ నోటిఫికేషన్లు వాస్తవం అన్నారు. భూములు కోల్పోయే వాళ్ల ఆందోళనలు వాస్తవం.. ఆ ఆందోళనలకు అప్పట్లో ప్రతిపక్షం సమర్ధన కూడ వాస్తవమేనన్నారు. బలవంతాన, అతి కష్టం మీద భూమి పరిమితిని దాదాపు 3000 ఎకరాలకు కుదించారని.. విమానాశ్రయం నిర్మాణానికి వేలం ద్వారా బిడ్లు ఆహ్వానించారన్నారు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బిడ్డు గెలుచుకోవడం కూడా వాస్తవమేనని.. GMR కోసం ఆ వేలాన్ని క్యాన్సిల్ చేయడం వాస్తవం (అప్పట్లో పౌర విమాన శాఖ మంత్రి అశోక్ గజపతి రాజు గారు. బలవంతాన ఒప్పుకున్నారు) అని బాంబ్ పేల్చారు. 'వేలం నిబంధనలని సవరించి తిరిగి వేలం వెయ్యడం, ముందుగానే 'నిర్ణయించిన' ప్రకారం GMR అప్పజెప్పారు. అక్కడ మొదలైన పనులను జగన్ ప్రభుత్వం ఆపించారు. కాకినాడ SEZ లో GMR వాటాలను అరబిందోకు అప్పజెప్పడంతో పాటు ఇంకొన్ని 'విషయాల్లో' డీల్ కుదిరింది. 2023 లో పనులు తిరిగి ప్రారంభించడానికి అనుమతించారు. ఇప్పటి మంత్రి రామ్మోహన్ నాయుడు దగ్గరుండి పనులు వేగవంతం చేశారు. కావాల్సిన సదుపాయాలు, కనెక్టింగ్ రోడ్లకు మన పేద రాష్ట్ర ప్రభుత్వం డబ్బు కుమ్మరించింది. బట్టల షాపింగ్ మాల్ లాంటి (అక్కడ కనీసం పోటీ ఉంటుంది.. ఇక్కడ లాభాలు గ్యారంటీ) సంస్థ ప్రారంభానికి కోట్ల ఖర్చుతో ప్రభుత్వం హడావుడి చేస్తోంది. 13,000 మందితో ధింసానృత్యాలు, 'అల భోగాపురంలో' అంటూ అస్మదీయ పత్రికల కేరింతలు.. విజయవాడ ఎయిర్ పోర్ట్ పనులు ఎక్కడివక్కడే, ఇన్నేళ్ళకూ డైలీ ఒక్క అంతర్జాతీయ సర్వీసూ లేకపోవడం, తేకపోవడం చేదు వాస్తవం. వాట్సాప్ యుగంలో ప్రజల జ్ఞాపక శక్తి మీద అందరికీ చులకన.. అందుకే ఒక వరుసలో గుర్తు చెయ్యడం.. ఇవన్నీ రికార్డు మీదున్న వాస్తవాలే.. ఇప్పుడు నిర్ణయించుకోండి, భోగాపురం భోగం ఎవరిది, క్రెడిట్ ఎవరిది?' అని ఏబీ వెంకటేశ్వరరావు ట్వీట్ చేశారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ జాతికి అంకితం




విజయనగరం జిల్లా, : భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ శనివారం ప్రారంభించారు. విమానాశ్రయాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ప్రధాని వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రులు ఉన్నారు. రూ.4,727 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించారు. ఈ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవనంలోని ఏర్పాటు చేసిన అతిపెద్ద వీడియో వాల్‌ను ప్రధాని పరిశీలించారు. ఈ వీడియో వాల్‌లో ప్రదర్శించిన వివిధ పుణ్యక్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాంధ్ర చరిత్రాక అంశాలను ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. విమానాశ్రయ ప్రాంగణంలోని వివిధ కళాకృతులను మోదీ ఆసక్తిగా పరిశీలించారు. టెర్మినల్ ప్రాంగణంలో ప్రధాని మోదీతో గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం, +వీ= ప్రతినిధులు ఫొటో దిగారు. ఓపెన్ టాప్ జీపులో వెళ్తూ 13,500 మంది గిరిజన మహిళలు ప్రదర్శించిన థింసా నృత్యాన్ని ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వీక్షించారు. ఓపెన్ టాప్ జీపులోనే సభా వేదిక వద్దకు నేతలు వెళ్లారు. బహిరంగ సభావేదికపై ప్రధాని మోదీకి బొబ్బిలి వీణను సీఎం చంద్రబాబు బహూకరించారు. ఈ వేదికపై ప్రధాని మోదీని పొందూరు ఖాదీ కండువాతో సీఎం చంద్రబాబు సత్కరించారు.

# ఎఐ తో జర భద్రం

మానవ మేధస్సు ఎంతో అభివృద్ధి చెందుతూ దేశం, ప్రపంచం పురోభివృద్ధి వైపు పరుగులు తీస్తుంది. అసలు రవాణా సౌకర్యమే లేని రోజుల నుండి భూమిపై మాత్రమే కాకుండా గాలిలో, నేలలో, నీటిలో, అన్నింట రవాణా సౌకర్యాలను మెరుగుపరచుకున్నాము. గ్రామ్‌ఫోన్ నుండి స్మార్ట్‌ఫోన్స్, ఐ ఫోన్స్‌లను వినియోగంలోనికి తెచ్చుకున్నాము. ఇక్కడే అసలు కథ మొదలైంది. ఈ స్మార్ట్ ఫోన్స్, ఐఫోన్స్‌లలో యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్స్ అంటూ చాలా రకాల ఫీచర్స్ అందుబాటులోనికి వచ్చాయి. అంతే కాకుండా ఛార్జీపీటీ, ఎఐ అనేవి కూడా ప్రస్తుతం రాజ్యమేలుతున్నాయి. అందుకు నిదర్శనమే ఇటీవల కాలంలో అమెరికాలో జనరల్ మోటర్స్‌కి చెందిన కంపెనీలో వెయ్యిమందికి పైగా ఉద్యోగులను వారి విధుల నుండి తొలగించి ఆ స్థానంలో 50 రోబోలను ప్రవేశపెట్టింది. ఆ రోబోట్లు వెహికల్ అసెంబ్లింగ్ యూనిట్‌లో మిగిలిన సిబ్బందితో కలిసి పనిచేస్తున్నాయి. ఎఐ వలన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను కూడా తొలగించే ప్రమాదం లేకపోలేదు. 20 మంది చేసే పని ఒక్క రోబో చేయగలుగుతుంది. అంటే పని సులభతరం అవుతుంది. కాని వేలమంది కార్మికులు, ఉపాధి కోల్పోతే వారి కుటుంబాలు వీధిన పడతాయి. సరిపడినంత ఆదాయం లేకపోవడం వలన నిత్యావసరాలకు సరిపడిన ఆదాయం రాక (లేక) వారు దొంగతనాలకు, దోపిడీలకు , మోసాలకు పాల్పడవచ్చు. విలువలకు తిలోదకాలిచ్చి, మానవ మనుగడను భ్రష్టు పట్టించి సమాజ ద్రోహులుగా, దేశ ద్రోహులుగా మారే ప్రమాదం లేకపోలేదు. అభివృద్ధి చెందడం తప్పు కాదు. మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఉత్పన్నం కారాదు. మానవులకు ఉపయోగపడే విద్య, జ్ఞానం ఉండాలే కాని వారి జీవన స్థితిగతులను తలక్రిందులు చేసే విజ్ఞానం అంత మంచిది కాదు. మనం స్కూలులో లెక్కల మాస్టారు చెప్పిన లెక్కలో ఒక వ్యక్తి ఒక పనిని 30 రోజులలో పూర్తి చేస్తే 10 మంది అదే పనిని ఎన్ని రోజులలో చేస్తారు అనే లెక్కల ప్రశ్నకు సమాధానం వ్రాసేవాళ్ళం. కాని నేడు అదే పరిస్థితి మనకు రోబోలకు మధ్య జరుగుతుంది. మనిషి జీవన స్థితిగతులకు అంతరాయం ఏర్పడి మానవ ఉనికిని కోల్పోయే పరిస్థితి రాకముందే మేధావులు మేల్కొనాలి. మేధావులు ఊహించిందే జరుగుతున్నప్పుడు దానికి అడ్డు కట్టవేయాల్సిన బాధ్యత కూడా మేధావులపైనే ఉంది. విజ్ఞానం వినోదాన్ని అందిస్తూనే చాపకింద నీరులా మనలను బానిసలుగా మారుస్తుంది. ఆ విషయం తెలిసినా కూడా అందులో నుండి బయటకు రాలేకపోతున్నాము. చిన్న పిల్లల నుండి పెద్దవారి వరకు అందరూ సెల్‌ఫోన్‌లకు బానిసలౌవుతున్నారు. చిన్న పిల్లలు సెల్ చూపిస్తేనే కాని భోజనం చేయడం లేదు. తల్లిదండ్రులు కూడా మా బాబు, పాప సెల్ చూపిస్తేనే భోజనం చేస్తుంది. సెల్ ఆన్ చేసి, గేమ్స్ ఆడుకుంటారు అని గొప్పగా చెబుతున్నారు. ఇటీవల ఒక టీచరు తన క్లాసులో అతిగా సెల్ వాడడం వలన కళ్ళు ఎలా పనిచేయకుండా పోయాయో అనేది ఒక నాటిక రూపంలో చూపించి, పిల్లలకు సెల్ ఇవ్వగా ఏ ఒక్క పిల్ల వాడు సెల్ తీసుకోలేదు సరికదా బలవంతంగా ఇచ్చిన వద్దు, వద్దు కళ్ళుపోతాయి అంటూ ఏడుస్తున్నారు. చిన్న పిల్లల కాబట్టి వారు వెంటనే రియాక్టు అయ్యారు. అన్నీ తెలిసిన పెద్దవారు మాత్రం అజ్ఞానంతో ప్రవర్తిస్తున్నారు. పిల్లలు సెల్ వద్దు అని అన్నట్లుగానే మనందరం కూడా ఎఐ లాంటివి వద్దు అని చెప్పాలి. వందమంది దోషులు తప్పించుకున్న ఫరవాలేదు కాని ఒక్క నిర్దోషికి కూడా శిక్షపడకూడదు అనేది న్యాయ సిద్ధాంతమైనట్లు ఎఐ ద్వారా వంద లాభాలు వున్న ఒక్క నష్టం అయినా ఎక్కువే అనే రీతిలో ఆలోచించాలి. 1000 మంది ఒక కంపెనీలో ఉద్యోగాలను కోల్పోతే వేల, లక్షల కంపెనీలలో కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోవలసి వస్తుంది. కొన్ని కోట్ల మందికి నష్టం వాటిల్లే ప్రమాదం వుంది. పరిస్థితి మరీ విషమించక ముందే మేధావులు తగు నిర్ణయాలు, జాగ్రత్తలు తీసుకోవాలసిన అవసరం ఎంతైనా వుంది.



– గొర్రెల సత్యవతి, సెల్: 9492387819

## కోవిడ్, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: జిల్లా వైద్యాధికారి కె. అనిత



కాకినాడ సిటీ ఆగస్టు 1 జి ఎస్ బి వార్త : జిల్లాలో సీజనల్ వ్యాధులు మరియు కోవిడ్ పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా వైద్యాధికారి కె. అనిత పిలుపునిచ్చారు. ప్రస్తుతం జిల్లాలో కేవలం ఒక్క కోవిడ్ కేసు మాత్రమే నమోదైందని, మిగిలిన ప్రాంతాల్లో ఎలాంటి కేసులు లేకపోవడం శుభపరిణామమని ఆమె తెలిపారు. గతంలో కోవిడ్ సెకండ్ వేవ్ సమయంలో పాటించిన విధంగానే ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భౌతిక దూరం పాటించడం, విధిగా మాస్కులు ధరించడం, షేక్ హ్యాండ్స్ ఇవ్వకపోవడం మరియు శానిటైజర్లను క్రమం తప్పకుండా వాడాలి. దగ్గు, జలుబు, జ్వరం వంటి కోవిడ్ లక్షణాలు ఏవైనా కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలి. బయట లభించే నాణ్యత లేని పరీక్షలను పరిగణలోకి తీసుకోవద్దు అని తెలిపారు. వర్షాకాలంలో నీటి ద్వారా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, నీటిని 100 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్ద బాగా మరిగించి, చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి. ఆహార పదార్థాలు తినే ముందు, మల విసర్జన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వ ఉంచిన ఆహారాన్ని తినకూడదు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా ఇంటి చుట్టూ కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు, పాత పాత్రలలో నీరు నిల్వ ఉండకుండా చూసి తొలగించాలి. ఫ్రైడే – డ్రై డే: ప్రతి శుక్రవారాన్ని "ఫ్రైడే – డ్రై డే" గా పాటించి, ఇళ్లలోని నీటి పాత్రలను శుభ్రం చేసుకోవాలి. వ్యాధుల కట్టడికి ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉంది. ప్రజలు కూడా సామాజిక బాధ్యతగా తగిన జాగ్రత్తలు పాటించి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తమను తాము కాపాడుకోవాలని వైద్యాధికారి విజ్ఞప్తి చేశారు.

ఛలో పాడేరు ఆగస్టు 7 జరిగే

## ఆదివాసీల అరణ్య గర్జన మహాసభకు ఆదివాసీలంత తరలి రండి



దేవీ పట్నం,ఆగష్టు 1 జి ఎస్ బి వార్త : దేవీ పట్నం మండలంలో జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ....ఆగస్టు 7 తేదీన పాడేరులో జరిగే ఆదివాసీల అరణ్య గర్జన మహాసభకు ఆదివాసీలంత తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ... ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన గాని ఆదివాసీల పట్ల సవితి తల్లి ప్రేమగా చూస్తున్నారు తప్ప భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు,చట్టాలను పటిష్టంగా అమలు చేయకపోగా ఆదివాసీలకు ప్రత్యేకంగా ఏమిచేయటం లేదన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలకు కొత్తగా ఏమి ఇవ్వకపోయినా పర్వాలేదు గానీ ఆదివాసీల కోసం ఉన్న ప్రత్యేక హక్కులు,చట్టాలు సక్రమంగా అమలు వాటి పరిరక్షణ కోసం చిత్తశుద్ధితో పాలకులు అధికారులు పని చేస్తే ఎంతో పురోగతి సాధించవచ్చు అన్నారు. అలాగే భారత్ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇప్పటి 79 సంవత్సరాలు పూర్తి కావస్తున్న షెడ్యూల్డ్ ప్రాంతంలో ఇంకా రహదారులు,వాగులకు బ్రిడ్జిలు,గ్రామ గ్రామాన హాస్పిటల్ సరిగా ఏజెన్సీ ప్రాంతాల్లో లేక గిరిజనులు నడక మార్గాన డోలు మోతలు మీదే ఆధారపడి జీవిస్తున్న హిల్ ట్రిబెల్స్ బాధలు వర్ణనాతీతం అన్నారు మరో వైపు ఏజెన్సీ ప్రాంతంలోనే నీళ్లు నిల్వ ఉంచేందుకు లెక్కకు మించిన ప్రాజెక్టులు నిర్మించి ఆదివాసీలను నిర్వాసితులను చేస్తున్నారు. కానీ ఆ ఆదివాసీల కు ఉన్న సాగు భూములకు ఒక్క చుక్క సాగు నీరు అందించటంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు విఫలం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యముగా షెడ్యూల్డ్ ప్రాంతంలో బినామీ వ్యవస్థ నడుస్తుంది ఆ బినామీ వ్యవస్థ ఉన్నంత కాలం ఆదివాసీ తెగలు యొక్క హక్కులు,చట్టాలను దెబ్బస్తున్నారన్నారు. నేడు 1/70 భూ బదలాయింపు చట్టాన్ని రద్దు చేయాలని,లేదా సవరించాలని మరియు షెడ్యూల్ ఏరియాలో నాన్ ట్రైబల్స్ వ్యక్తులకు కూడా రాజకీయాలలో అవకాశాలు కల్పించాలని డిమాండ్ తో సుప్రీం కోర్టులో సుమారు 1700 మంది పిటిషన్ దాఖలు చేయడం రాజ్యంగా విరుద్ధం ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న ఆదివాసీ ఎమ్మెల్యేలు,ఎంపీలు మరియు మినిస్టర్స్ రెండు తెలుగు రాష్ట్రాల్లో ట్రైబల్ ప్రయోజనాలు కోసం మాట్లాడకపోవడం చాలా బాధాకరం,ఆదివాసీలను ఓటు బ్యాంకు రాజకీయలకు మాత్రమే వాడుకుంటున్నారు తప్ప కనీసం టి.ఏ.సి ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ సభ్యులు తీర్మానం చేసి ప్రభుత్వానికి (కేబినెట్ )పై ఒత్తిడి తీసుకురావాలి. ఆదివాసీల యొక్క హక్కులు, చట్టాలను,అభివృద్ధి సంక్షేమం మరియు ప్రయోజనాలు రక్షించే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదే అన్నారు. ఆదివాసీల భవిష్యత్ ఉండాలంటే మైదాన ప్రాంతాల నుండి షెడ్యూల్డ్ ప్రాంతానికి వచ్చే ఆదివాసీయేతరుల ఈ వలస విధానం నిరోధించాలి

వేరే రాష్ట్రాల్లో నుండి బ్రతుకు తెరువు కోసమై వలసలు పెరిగే కొలది షెడ్యూల్ ఏరియాలో గిరిజనులు హక్కులు అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ సమాజం ఎప్పటికపుడు మేలు కొంటు జాతి హితం కోసం కృషి చేసే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదివాసీల పట్ల చిత్త శుద్ధి ఉంటే ఆదివాసీల భూములకు సాగునీళ్లు ఇచ్చి భూమి అన్యాక్రాంతం కాకుండా భూ బదలాయింపు నిషేధ చట్టం పటిష్టంగా అమలు చేయాలని మరియు షెడ్యూల్డ్ ప్రాంతంలో భూమి ఆదివాసీలది ఐనప్పుడు ఉద్యోగాలనీ 100 శాతం ఆదివాసీ నిరుద్యోగులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర ఏపీ ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు భారత్ ఆదివాసీ పార్టీ స్టీరింగ్ కమిటీ జిల్లా ప్రసార కార్యదర్శి చవలం విద్యాసాగర్ మొదలైన వారు పాల్గొన్నారు.

## ధవలేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాదహెచ్చరిక జారీ



రాజమహేంద్రవరం ఆగస్టు1 జి ఎస్ బి వార్త : రాజమండ్రిలోని ధవలేశ్వరం సర్దార్ కాటన్ బ్యారేజ్ వద్ద శనివారం ఉదయం 10 గంటలకు మొదటి ప్రమాద హెచ్చరిక ను ఇరిగేషన్ అధికారులు జారీ చేసా రు గోదావరి నీటిమట్టం 11.75 అడుగులు కు చేరడంతో అధికారులు బ్యారేజ్ నుంచి 175 గేట్లు ఎత్తి ?10, 0,1410 చెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. బ్యా రేజ్ వద్ద వరద ఉధృతిమరింత పెరిగే ఆ వ కా సం ఉందని అధికారులు తెలిపారు

## వర్షం వేళ కార్పొరేషన్ అలర్ట్.. డ్రైనేజీలపై ప్రత్యేక నిఘా

### ప్రధాన డ్రైనేజీలను పరిశీలించిన అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్

కాకినాడ సిటీ ఆగస్టు 1 జి ఎస్ బి వార్త: నగరంలో శనివారం ఉదయం కురిసిన వర్షం నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కాకినాడ నగర పాలక సంస్థ యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రధాన డ్రైనేజీల్లో వర్షపు నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తూ, ఎక్కడా నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డులోని ప్రధాన డ్రైనేజీ అవుట్‌లెట్‌ను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రధాన డ్రైనేజీ అవుట్‌లెట్ వద్ద ఎలాంటి అడ్డంకులు లేకుండా కాలువల్లో వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైనేజీల్లో చెత్త, పూడిక పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, వర్షాకాలంలో ప్రత్యేక అప్రమత్తతతో పనిచేయాలని సూచించారు.

అనంతరం వివేకానంద పార్కు సమీపంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి నిర్వహణ, పరిశుభ్రత, ఆహార నాణ్యతపై ఆరా తీశారు. అల్పాహారం తీసుకుంటున్న ప్రజలను పలకరించిన అదనపు కమిషనర్, వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణంలో సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అదనపు కమిషనర్ వెంట శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



## ఏలేరు సాగునీరు పంపిణీని కట్టుదిట్టంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్




కాకినాడ సిటీ ఆగస్టు 1 జి ఎస్ బి వార్త : ఏలేరు ఆయకట్టు కింద సాగు నీరు పంపిణీని వంతులు వారి విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ రెవెన్యూ, వ్యవసాయం, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలేరు ఆయకట్టు కింద సాగునీరు పంపిణీని వంతులు వారి విధానం అమలు, అధికారుల బృందం నిత్యం పర్యవేక్షణ, రైతులకు ఎల్నినో ప్రభావం, సాగునీరు ఎద్దడి, పంటల భీమా నమోదుపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై సిబ్బందికి జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం, ప్రస్తుత జిల్లాలో సాగునీటి వనరుల లభ్యత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఏలేరు జలాశయం కింద ఉన్న ఆయకట్టుకు అలాంటి సమస్యలు తలెత్తకుండా పంతులు వారి విధానాన్ని అత్యంత కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. సాగునీరు పంపిణీ వంతుల వారి విధానం పటిష్టంగా అమలయ్యేలా రెవెన్యూ వ్యవసాయం ఇరిగేషన్ అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందంలోని అధికారులు నీటి విడుదల సమయంలో అనధికారికంగా సాగునీరు వినియోగించ కుండా నిత్యం పర్యవేక్షణ చేసి, చివరి పంట భూములకు సజావుగా సాగునీరు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని చెప్పారు. రైతులు సాగునీరుపై కంట్రోల్ రూమ్ నెంబర్ 9849903879కు ఫోన్ చేసి తమ సమస్యను తెలియపరచవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ప్రధానంగా రైతులందరూ ఖరీఫ్ సీజన్ కుసంబంధించి పంటల బీమా నమోదు చేసుకునేలాచూడాలన్నారు. ఏలేరు ఆయకట్టు కింద సాగవుతున్న 53 వేల ఎకరాలు పంటల బీమా కింద నమోదయ్యేలా చూడాలన్నారు. ఆగస్టు 15 నాటికి రైతులందరూ తప్పనిసరిగా పంటల బీమా పథకం కింద నమోదు అయ్యేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎల్నినో ప్రభావం, పంటల భీమా నమోదు,రైతులను ఆరుతడి పంటలవైపు ప్రోత్సహించడం వంటి అంశాలపై రైతు సేవా కేంద్రం స్థాయిలో సాగునీటి సంఘాలు, రైతు సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు, వ్యవసాయ శాఖ అధికారి కె రాబర్ట్ పాల్, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, డీఈ రవి కుమార్, ఎల్డీఎం సీహెచ్ఎస్వీ ప్రసాద్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరితిత్తుల క్యాన్సర్ పట్ల అప్రమత్తత అవసరం : డాక్టర్ లావణ్య



కాకినాడ సిటీ ఆగస్ట్ 1 జి ఎస్ బి వార్త : ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా కాకినాడ మిత్ర హార్ట్ కేర్ హాస్పిటల్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ లావణ్య ప్రజలకు కీలక ఆరోగ్య సందేశం అందించారు. ప్రస్తుత కాలంలో ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులుక్రమంగపెరుగుతున్నాయని, దీనికి ముఖ్య కారణాలు మరియు నివారణ మార్గాలపై ఆమె అవగాహన కల్పించారు. సిగరెట్ లేదా ఇతర పొగాకు ఉత్పత్తులు సేవించడం దీనికి ప్రధాన కారణం గా ఆమె తెలిపారు . పొగ తాగేవారికి దూరంగా ఉన్నప్పటికీ, వారు వదిలే పొగను పీల్చడం ద్వారా కూడా క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందనీ అలాగే గాలిలో ఉండే హానికరమైన కాలుష్య కారకాలు ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపుతాయనీ ,కొన్ని రకాల హానికరమైన రసాయనాలు, దుమ్ము ధూళి ఉండే ప్రదేశాలలో పనిచేయడం.?ద్వారా కూడా ఇబ్బందులు వస్తాయని అన్నారు ఎవరికైనా మూడు వారాలకు మించి తీవ్రమైన దగ్గు ఉండటం మరియు ?దగ్గుతున్నప్పుడు రక్తం పడటం. విపరీతమైన ఆయాసం కలగడం. కారణం లేకుండా బరువు తగ్గిపోవడం. ఆకలి పూర్తిగా మందగించడం. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే డాక్టర్ని సంప్రదించాలని సూచించారు. ఏ క్యాన్సర్ కైనా చికిత్స కంటే నివారణే మిన్న అని డాక్టర్ లావణ్య తెలిపారు. ఇప్పటికే స్మోకింగ్ అలవాటు ఉన్నవారు వెంటనే మానుకోవడంఉత్తమం. కాలుష్య ప్రాంతాలకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా మాస్క్ ధరించాలి. వైద్య రంగంలో వచ్చిన ఆధునిక టెక్నాలజీ కారణంగా ఇప్పుడు ఎక్స్-రే (ఴ-తీఖఎ), సి.టి (జు ంఝఅ) వంటి పరీక్షల ద్వారా లంగ్ క్యాన్సర్ ను ముందస్తుగానే గుర్తించవచ్చు.?వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేసుకునే అవకాశం ఉంటుందని, కాబట్టి ఏ చిన్న లక్షణం కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు.

## కరప బీసీ గురుకుల హాస్టల్ కు సౌండ్ సిస్టమ్ అందించిన ఎంపీ సాన సతీష్



కరప (జిఎస్ బి వార్త) : కరప మహాత్మా జ్యోతి రావు పూలే గురుకుల బీసీ హాస్టల్ కు రాజ్యసభ సభ్యులు ఎంపీ సాన సతీష్ ఆదేశాల తో ఇంచార్జి మేకా లక్ష్మణరావు 10,500 రూపాయల విలువైన వైర్ లెస్ మైక్ సిస్టమ్ ను అందించారు. ఈ సందర్భంగా శనివారం కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రామకృష్ణారావు కు విద్యార్థుల సమక్షంలో సౌండ్ సిస్టమ్ అందించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ జిల్లా ఆర్గనైజ్డ్ సెక్రటరీ దేవు వెంకటేశ్వర రావు , కరప మాజీ ప్రెసిడెంట్ పోలిశెట్టి నారయ (తాతీలు) , బీసీ హాస్టల్ మాజీ చైర్మన్ మంచాల శ్రీనివాస్ , పేపకాయల తణుకులు రాజు , సింగినీడి సత్యనారాయణ , స్కూల్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# నల్లా వారి మెరక అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన



ముమ్మిడివరం, ఆగస్టు 01 ( జియస్ బి వార్త): ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ముమ్మిడివరం పరిధిలోని ఐ. పోలవరం మండలం, గుత్తినదీవి సెక్టార్, జి. వేమవరం పంచాయతీ పరిధిలో ఉన్న నల్లా వారి మెరక అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సెక్టార్ విస్తరణ అధికారి డి. మీనాక్షి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె తల్లిపాల ప్రాముఖ్యత, పుట్టిన వెంటనే శిశువుకు ముర్రిపాలు (కొలస్ట్రం) ఇవ్వడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించారు. శిశువుకు జననం నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఈ సమయంలో నీరు, ఇతర పానీయాలు లేదా డబ్బా పాలు ఇవ్వకూడదని సూచించారు. అలాంటి ఆహారం వల్ల శిశువుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. ఆరు నెలలు పూర్తైన తర్వాత అనుబంధ ఆహారాన్ని ప్రారంభించి, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. పిల్లలకు ఇచ్చే ఆహారంలో ఉప్పు, చక్కెర, నూనె తక్కువగా ఉండేలా చూసుకోవాలని, ప్యాకెట్ ఫుడ్ ఇవ్వకూడదని తెలిపారు. ప్యాకెట్ ఆహారాల వల్ల చిన్నారులు అనేక అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని వివరించారు. ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది రేవు ప్రియాంక, అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురం, గుమ్మళ్లదొడ్డిలో ఘనంగా కంబాల కానుక వనితల వేడుక...

**1,650 మంది మహిళలకు పట్టు చీరలు పంపిణీ చేసిన కంబాల శ్రీనివాసరావు..**



గోకవరం ఆగస్టు 01 జి ఎస్ బి వార్త : గోకవరం మండలం అచ్చుతాపురం, గుమ్మళ్ళదొడ్డి గ్రామాలలో శుక్రవారం రాత్రి నిర్వహించిన కంబాల కానుక వనితల వేడుక పట్టు చీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్పీ–1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు తొలిత ఆయా గ్రామాల మహిళలు హరతులతో స్వాగతం పలికారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువత అభిమానులు ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. ఆయా గ్రామాలలోని ఆలయాలను దర్శించుకుని, పూజలు నిర్వహించి, గ్రామ దేవతలకు తొలి చీరలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల నుంచి కులమతాలకు అతీతంగా మహిళలు తరలివచ్చారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివారావు మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా మహిళలకు ఉచితంగా పట్టు చీరలను అందించేలాగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనదని, వారిని గౌరవించుకోవడం మన బాధ్యతని అన్నారు. కులమతాలకు అతీతంగా జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం, మూడు నియోజకవర్గాల్లో తమ సేవలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదం, సహకారంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని వెల్లడించారు. పట్టు చీరల పంపిణీ కార్యక్రమానికి గ్రామాలలో మహిళాల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. అనంతరం అచ్చుతాపురం గ్రామంలో 730 మంది మహిళలకు, గుమ్మళ్ళ దొడ్డి గ్రామంలో 920 మంది మహిళలకు ఉచితంగా పట్టు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# పూర్తి అవగాహనతో పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు...

**తల్లిపాలు వారోత్సవాల ప్రారంభంలో పిడి లక్ష్మి**

సామర్లకోట, ఆగస్టు 1, జి ఎస్ బి వార్త : సమాజంలో తల్లిపాల ప్రాదాన్యతపై పూర్తి అవగాహన ద్వారానే పుట్టిన మొదటి గంటలో శిశువుకు తల్లిపాలు అందే విధంగా జిల్లావ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నట్టు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి అన్నారు. ఆమె ఆధ్వర్యంలో సామర్లకోట చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ కార్యాలయంలో జిల్లాలోని అందరు సిడిపివో లు, అంగన్వాడీ సూపర్ వైజర్ లకు సమీక్షా సమావేశం, తల్లిపాల వారోత్సవాలు -- 2026 కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ పిలుపు మేరకు ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు "ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు" నిర్వహించబడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పిడి తెలిపారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడమే కాకుండా, వ్యాధి నిరోధక శక్తిని పెంచి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడతాయన్నారు. అయితే దేశంలో నవజాత శిశువు జన్మించిన మొదటి గంటలో తల్లిపాలు 67 శాతం పిల్లలకు మాత్రమే అందుతున్నాయని ఆమె అన్నారు. అలాగాక మిగిలిన పిల్లలకు కూడా పుట్టిన గంటలోపే తల్లిపాలు అందే దిశగా అవగాహన ప్రచారాన్ని చేపడుతున్నట్టు పిడి చెప్పారు. కాగా చిన్నారులకు మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం అత్యంత అవసరమని వైద్య నిపుణులు ఆడిషనల్ డి ఎంహెచ్ఓ డాక్టర్ ప్రశాంతి సూచించారు. అనంతరం రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం వరకు తల్లిపాలను కొనసాగిస్తూ, అనుబంధ ఆహారాన్ని అందించాలి అని డా. రమ్యశ్రీ సూచించారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం, అపోహలను తొలగించడం, ఆరోగ్యకరమైన మాతా--శిశు సంరక్షణను ప్రోత్సహించడం లక్ష్యంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలోని ప్రజలందరూ తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి, ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి జెస్సి, సీడీపీఓ జి ఉష, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ పి వెంకట లక్ష్మి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సి హెచ్ వెంకట్రావు, జిల్లాలోని అన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓలు, సూపర్వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# కోన ప్రాంతంలో 'అరబిందో' 'సేవలు "తలమానికం"

**ఎమ్మెల్యే ధివ్య**




తొండంగి, (జి ఎస్ బి వార్త), ఆగస్టు – 01 : కోన ప్రాంత ప్రజలసేవలో అరబిందో ఫార్మా కంపెనీ తరిస్తుందని, ఈ ప్రాంతంలో వీరి సేవలు తలమానికమని ప్రభుత్వ విప్ యనమల ధివ్య పేర్కొన్నారు.అరబిందో కంపెనీ చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు అరబిందో ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కోనప్రాంతం పారిశ్రామికీకరణకు అనువైన ప్రాంతమని, ఈప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు స్థాపించే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామని యనమల దివ్య అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే కోన ఫారెస్ట్ లో పారిశ్రామికీకరణకు అన్ని హంగులతో కూడిన మౌళిక వసతులు కల్పించిందని, తొండంగి మండలం ఏ వీ నగరంలో అరబిందో సంస్థ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ సభలో ఆమె మాట్లాడారు.సీనియర్ నేతలు యనమల నాగేశ్వరరావు, యనమల రాజేష్ లతో కలిసి కొమ్మనాపల్లి జంక్షన్ వద్ద రెండున్నర కోట్ల రూపాయలతో అరబిందో ఫార్మా కంపెనీ నిర్మించిన వంతెనను ఎమ్మెల్యే ప్రారంభించారు. దీంతో పాటు యనమల దివ్య మరో ఏడున్నర లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ పరిశ్రమలు ఏర్పాటు అయితే నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని, అలాగే సీఎస్ఆర్ నిధులతో గ్రామాల్లో మౌళిక సదుపాయాలు మెరుగుపడి గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అంతకు ముందు అరబిందో ప్రతినిధులు ప్రభుత్వ విఫ్ యనమల దివ్య కు ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాలిబోయిన చంద్రరావు,మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు,యనమల పెదబాబు, మాజీ జడ్పీటీసీ యనమల కృష్ణ,కొయ్యా శ్రీను,కొయ్యా కేశవ్,కొయ్య సూరిబాబు, కేబుల్ శ్రీను,ఐడియా శ్రీను, పీర్ల శివ,మనిమల కొండబాబు, కడారి శ్రీను,మనిమల సతీష్ తదితరులు పాల్గొన్నారు ఈకార్యక్రమంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ డైరెక్టర్ ఎస్.సదానందరెడ్డి,ప్రముఖులు ఎం.వి. రామకృష్ణ లైఫియస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎంవీ రామకృష్ణ, వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అరబిందో ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ కె.సత్యానందరెడ్డి, అరబిందో ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ పి.శరత్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్వాయర్ పీచు పరిశ్రమల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

**కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**



అమలాపురం ఆగస్టు 1, (జిఎస్ బి వార్త) : క్వాయర్ పీచు పరిశ్రమలు నాణ్యతా ప్రమాణాలను తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శనివారం అమలాపురం మండలం భట్నవిల్లి గ్రామంలోని శివాలయం గుడి దగ్గర విశ్వాస క్వాయర్ పీచు పరిశ్రమను సందర్శించి క్వాయర్ పరిశ్రమ ఆధారిత ఉత్పత్తులు, క్వాయర్ పీచు పరిమాణం,నాణ్యత, రస్ట్, క్వాయర్ పిట్ వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విస్తారంగా లభించే కొబ్బరి పీచును విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడం ద్వారా గ్రామీణ యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు పెంపొందుతాయని అన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ విశ్వాస్ పరిశ్రమ యజమాని ముల్లంగి శ్రీనివాసను పరిశ్రమ ఉత్పత్తి ప్రక్రియ విధానం, ఎగుమతి, దిగుమతులు ఏ ఏ ప్రాంతాలకు సరఫరా వంటి అంశాలను అడగగా యజమాని లంక గ్రామాల నుంచి కొబ్బరి కాయలు వస్తాయన్నారు. కొబ్బరి తయారీ యూనిట్ నుండి పీచు లభిస్తుందని తెలియజేయగా కొబ్బరి పీచు నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. కొబ్బరి రస్ట్ ఎక్కువగా ఇటుక బట్టీలకు పంపించడం జరుగుతుందన్నారు. కాయిర్ ఆధారిత యూనిట్ల స్థాపనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల ఆర్థిక సహాయాలు, శిక్షణ, సబ్సిడీలు అందిస్తున్నాయని,స్వయం సహాయక సంఘాలు, యువ పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉపాధితో పాటు ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా కోనసీమ జిల్లాలో కూడా కాయిర్ పరిశ్రమను అభివృద్ధి చేసి, కొబ్బరి రైతులకు అదనపు ఆదాయం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన చర్యలు చేపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం తాసిల్దార్ కె.దివాకర్, డిపిఎం పెన్షన్స్ డివిఎల్ అన్నపూర్ణ, పంచాయతీ సెక్రటరీ డి. జ్యోతి రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యనమల ధివ్య



తొండంగి, (జి ఎస్ బి వార్త), ఆగస్టు – 1. : ఓవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం ఈరెండింటికీ సమప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని పెంచుకుందని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు.శనివారం తుని నియోజకవర్గంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జాతరను తలపించింది.తుని మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన చామవరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య ముఖ్య అతిథిగా విచ్చేసారు.లోవ దేవస్థానం చైర్మన్ కరపా అప్పారావు ఎంపీపీ బొప్పన రాము, జనసేన యువ నాయకుడు బొప్పన రాంబాబులతో కలిసి ఇంటింటికీ వెళ్ళిన యనమల దివ్య పెన్షన్లు పంపిణీ చేసారు.వృద్ధులు, వికలాంగులు వితంతువుల ఆత్మీయ పలకరింపులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అర్హత ఉన్నవారందరికీ సంక్షేమ పథకాలను వర్తింప చేస్తున్నామని ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను నిరాటంకంగా కొనసాగిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో పరవాడ తాతబాబు,కుర్రా వెంకట రమణ,తమరాన వరలక్ష్మీ, రామకృష్ణ,తమరాన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తమ్మవరంలో విస్తృతంగా 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం

**- మత్స్యకారులు, శెట్టిబలిజ కుటుంబాలతో మమేకమైన మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు**




కాకినాడ రూరల్ ఆగస్టు 1 జి ఎస్ బి వార్త : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి, వారి సమస్యలను నేరుగా తెలుసుకునే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం శనివారం కాకినాడ రూరల్ మండలంలోని తమ్మవరం గ్రామంలో విస్తృతంగా నిర్వహించారు. టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు గ్రామంలోని మత్స్యమ్మగారి తోట, పాముగుంట ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు, స్థానిక అవసరాలను అడిగి తెలుసుకున్నారు. మత్స్యకారులు, శెట్టిబలిజ కుటుంబాలు అధికంగా నివసించే ఈ ప్రాంతాల్లో చేపల వేటపై ఆధారపడిన కుటుంబాల జీవన పరిస్థితులు, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామంలో మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సూపర్–6 హామీలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు ప్రోత్సాహక పథకాలు, సామాజిక భద్రతా కార్యక్రమాలు ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. అదేవిధంగా అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మత్స్యకారుల సంక్షేమం, చేపల వేటకు అవసరమైన సదుపాయాలు, గ్రామ అభివృద్ధి పనులు, తాగునీరు, రహదారులు తదితర సమస్యలను గ్రామస్థులు పిల్లి దంపతుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మత్స్యకారులు, సంప్రదాయ వృత్తిదారులు, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నూరుకుర్తి వెంకటేశ్వర రావు, క్లస్టర్ కన్వీనర్, మాజీ ఏఎంసీ చైర్మన్ కర్రి వెంకటరాజు, కొమరిశెట్టి నరసింగరావు, మాజీ సర్పంచ్ పిల్లి కృష్ణ ప్రసాద్ (బుజ్జి) తమ్మవరం టీడీపీ గ్రామ అధ్యక్షుడు గొల్లపల్లి త్రిమూర్తులు, టీడీపీ నాయకులు గొల్లపల్లి రమణ, కర్రి లోవరాజు, మల్లేష్, కామేశ్వరరావు, యల్లబోయిన ఉదయ్, కాళ్ళ శ్రీనివాస్,గుబ్బల శివ,లోవరాజు,కూటమి నాయకులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# తొలి తిరుపతికి పోటెత్తిన భక్తులు

**రూ. 2.12 లక్షలు ఆదాయం**



పెద్దాపురం, ఆగస్టు 1, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మండలం తొలి తిరుపతి క్షేత్రంలో శృంగార వల్లభ స్వామి దర్శనాలకు శనివారం భక్తులు పోటెత్తారు. ఈవో వడ్డీ శ్రీనివాసరావు, చైర్మన్ మొయిళ్ళ సంధ్యా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణ ఆచార్యులు, రవి ఆచార్యులు శ్రీ భూ సమేత శ్రీ శృంగార వల్లభ స్వామికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దూర ప్రాంతాలనుంచి సైతం వేలాదిగా భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనాలకు వచ్చిన భక్తుల ద్వారా శనివారం ఒక్కరోజే రికార్డ్ స్థాయిలో రెండు లక్షల 12 వేల 161 రూపాయల ఆదాయం లభించినట్లు ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. స్వామి దర్శనాలకు వచ్చిన భక్తులకు ఉదయం పులిహోర ప్రసాదాన్ని, మధ్యాహ్నం అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. పెద్దాపురం డిఎస్పీ బాలగంగాధర్ తిలక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించగా ఆయన శనివారం ఆలయంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, అధికారులు పాలకవర్గానికి తగు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. శతాబ్దాల చారిత్రిక ప్రాధాన్యత కలిగిన తొలి తిరుపతిలో శృంగార వల్లభ స్వామి దర్శనం సర్వ శుభకరమని అర్చకులు నారాయణచార్యులు తెలిపారు. దూర ప్రాంతాల నుండి స్వామి దర్శనాలకు వస్తున్న భక్తులకు షడ్రుచుల భోజన ప్రసాదాన్ని అందించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా రంప ఎర్రంపాలెంలో తల్లి పాలు వారోత్సవాలు.

గోకవరం: ఆగస్టు 1 జి ఎస్ బి వార్త : గోకవరం మండలంలోని రంపఎర్రంపాలెం గ్రామంలో అంగన్వాడి కేంద్రం -2 నందు తల్లి పాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి గర్భిణీ, బాలింతలు, అంగన్వాడి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అంగన్వాడి కార్యకర్తలు బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రసవమైన వెంటనే రోగ నిరోధిక శక్తినిచ్చే తల్లి ముర్రు పాలు పట్టించాలని తెలిపారు. పాలను పట్టించే సమయంలో తగిన జాగ్రత్త తీసుకోవాలన్నారు. తల్లిపాలు మొదటి టీకా వంటిదని, పిల్లలను డయేరియా న్యూమోనియా వంటి వ్యాధులు నుండి తల్లిపాలు కాపాడుతుందని తెలిపారు. అనంతరం డబ్బాలు వద్దు– తల్లిపాలు ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కాకర కృష్ణవేణి, తాడేపల్లి బొజ్జమ్మ, కొండేపూడి మైధిలి, గంటా అమ్మాణి, ఆయాలు, ఆరోగ్య ఎం ఎల్ హెచ్ పి. మాధురి,ఎ. ఎన్ఎం సంధ్యా రాగం సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతి అర్హుడికి గౌరవప్రదంగా సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

### - ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన "పిల్లి" దంపతులు



కాకినాడ రూరల్ ఆగస్టు 1 జి ఎస్ బి వార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని రమణయ్యపేటలోని బర్మా కాలనీ, కొత్తూరు, రాయుడుపాలెం, గైగోలుపాడు, వలసపాకల, వాకలపూడి గ్రామాల్లో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, కుటుంబ పరిస్థితులను తెలుసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా " పిల్లి" దంపతులు వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి అర్హుడికి సమయానికి పింఛన్ అందేలా చర్యలు చేపట్టిందన్నారు. పింఛన్ అనేది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ప్రభుత్వం కల్పిస్తున్న సామాజిక భరోసా అని పేర్కొన్నారు. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ప్రతి నెలా సకాలంలో పింఛన్ అందజేస్తుండటంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ కార్యాలయ ఇంచార్జి మేకా లక్ష్మణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా, క్లస్టర్ కో కన్వీనర్ పాలిక సతీష్, రమణయ్య పేట గ్రామ కమిటీ అధ్యక్షులు సీతారామయ్య, మాజీ సర్పంచ్ పిల్లి కృష్ణ ప్రసాద్ (బుజ్జి), కాళ్ళ శ్రీనివాస్, మేడిశెట్టి బుజ్జి, ఢిల్లీ, ఉదయ్, ఏడుకొండలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు సమన్వయంతో కృషి చెయ్యాలి



పెద్దాపురం, ఆగస్టు 1, జి ఎస్ బి వార్త : బాల్య వివాహాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఎం గంగ సూర్యనారాయణ, పెద్దాపురం ఆర్డీవో కృష్ణమూర్తి లు అన్నారు. జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆధ్వర్యంలో పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) పి కృష్ణమూర్తి అధ్యక్షతన పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో బాల్య వివాహ నిరోధక అధికారులకు డివిజనల్ స్థాయి అవగాహన, సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఎం గంగ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. బాలల హక్కుల పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమని, ముఖ్యంగా బాల్య వివాహాల నిర్మూలనలో రెవెన్యూ, పోలీసు, విద్య, ఐసీడీఎస్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖలు పరస్పర సహకారంతో పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రతి బాల్య వివాహ సమాచారాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి తక్షణ చర్యలు చేపట్టి, ప్రతి బాలుడి, బాలిక హక్కులను పరిరక్షించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణమూర్తి మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణ ప్రతి శాఖ యొక్క ఉమ్మడి బాధ్యత అన్నారు. గ్రామ, మండల స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి తల్లిదండ్రులు, విద్యార్థులు, యువత మరియు ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే రెవెన్యూ, పోలీసు, విద్య, ఐసీడీఎస్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో స్పందించి వాటిని అడ్డుకోవాలని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్ వెంకట్రావు మాట్లాడుతూ జి.ఓ. ఎంఎస్. నెం. 39, జి.ఓ. ఎంఎస్. నెం. 31 నిబంధనల ప్రకారం అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేసినప్పుడే గ్రామ, మండల స్థాయిలో బాల్య వివాహాలను సమర్థవంతంగా నిరోధించగలమన్నారు. బాల్య వివాహాల నివారణలో ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దాపురం డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహసిల్దార్లు, విద్యాశాఖ అధికారులు, సీడీపీవోలు, ఎస్‌హెచ్‌వోలు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవారి హుండీల ఆదాయం రూ. 23.46 లక్షలు

పెద్దాపురం, ఆగస్టు 1, జి ఎస్ బి వార్త : పెద్దాపురం ఇలవేల్పు అయిన శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయానికి గత 38 రోజుల హుండీల ఆదాయం రూ. 23,46,290 వచ్చింది. దేవాదాయ తనిఖీదారు వీ ఫణీంద్ర కుమార్, కాకినాడ నూకల మాలయ అధికారి ఎం వీరభద్రరావు, ఆలయ ధర్మకర్త చింతపల్లి శ్రీహర్ష ల పర్యవేక్షణలో శనివారం గత 38 రోజుల హుండీల ఆదాయాన్ని లెక్కించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన ఆలయ లెక్కింపులో ఆలయ కమిటీ సభ్యులు, భక్తమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొని సేవలు అందించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన లెక్కింపు కార్యక్రమంలో హుండీల ద్వారా రూ. 23,00,938, అన్నదానానికి రూ. 46,352, వెరసి రూ. 23,46,290 ఆదాయం వచ్చినట్టు ఆలయ అధికారిణి విజయలక్ష్మి తెలిపారు.



## జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ కి ఎంఓయు ప్రకారం జీతాలు అమలు చేయాలి

### గతం నుండి అమల్లో ఉన్న క్యాజువల్ లీవులు అమలు చేయాలి

కాకినాడ, ఆగస్టు 1; కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మరియు రంగరాయ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కి ఎంఓయు ప్రకారం జీతాలు అమలు చేయాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, అక్రమంగా విధులకు దూరం చేసిన సెక్యూరిటీ గార్డ్స్ ని విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో సెక్యూరిటీ గార్డ్స్ సుదీర్ఘ కాలం పోరాడిన విషయం తెలిసిందే. అదే సందర్భంలో డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ కి సెక్యూరిటీ గార్డ్స్ ఫిర్యాదు చేసారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలతో

పలుమార్లు చర్చల అనంతరం కొంతమంది సెక్యూరిటీ గార్డ్స్ ని విధుల్లోకి తీసుకున్నారు. శేరు దుర్గ అనే సెక్యూరిటీ గార్డ్ ని కూడా విధుల్లోకి తీసుకుంటున్నట్లు కాంట్రాక్టు సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ రాసిచ్చారు. శనివారం సాయంత్రం డిసిఎల్ ఎన్. బుల్లిరాణి సమక్షంలో జరిగిన జాయింట్ మీటింగ్ కి జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ వై. వీరబాబు, కాంట్రాక్టు సంస్థ తరపున శ్రీనివాస్, సుధీర్, సిఐటియు అనుబంధ సెక్యూరిటీ గార్డ్స్ శేరు దుర్గ, కాదా భాగ్యలక్ష్మి, ఎస్. సోమరాజు, బాలరాజు, సిఐటియు నాయకులు సిహెచ్. రాజ్ కుమార్, మేడిశెట్టి వెంకటరమణ, పలివెల వీరబాబు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిఎల్ ఎన్. బుల్లిరాణి మాట్లాడుతూ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం జిజిహెచ్ ఆర్ఎంసి లలో సెక్యూరిటీ గార్డ్స్ ని విధులకు దూరం చేయడం ప్రొసీజర్ కి విరుద్ధంగా జరిగిందన్నారు. అందువల్ల సెక్యూరిటీ గార్డ్స్ ని విధుల్లోకి తీసుకుని, డ్యూటీ నిలుపుదల చేసిన నాటి నుండి వెనుకటి జీతాలు చెల్లించాలని ఆదేశించారు. అదేవిధంగా కాంట్రాక్టు ప్రారంభమై 14 నెలలు గడిచినా ఎంఓయు ప్రకారం జీతాలు చెల్లించడం లేదని, గతం నుండి అమలవుతున్న క్యాజువల్ లీవులు రద్దు చేసారని దీనిపై సెక్యూరిటీ గార్డ్స్ కి న్యాయం చేయాలని సిఐటియు ప్రతినిధులు డిసిఎల్ ను కోరారు. గతం నుండి అమలవుతున్న క్యాజువల్ లీవులు అమలు చేయాలని, ఎంఓయు ప్రకారం జీతాలు చెల్లించాలని కాంట్రాక్టు సంస్థ ను డిసిఎల్ ఆదేశించగా కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ శ్రీనివాస్ వారం రోజులు గడువు కోరారు. జిల్లా కలెక్టర్ మరియు డిసిఎల్ ఆదేశాలు అమలు చేస్తామని అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్ పేర్కొన్నారు. సెక్యూరిటీ గార్డ్స్ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ హరీంధిర ప్రసాద్ మరియు డిసిఎల్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ లకు సిఐటియు తరపున పలివెల వీరబాబు ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి వర్ధంతి



అనపర్తి ఆగస్టు 1 ( జి ఎస్ బి వార్త ) మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యులు నల్లమిల్లి మూలారెడ్డి నాలుగవ వర్ధంతి సందర్భంగా అనపర్తి మండలం రామవరం, కుతుకులూరు, దుప్పలపూడి, బిక్కవోలు మండలం బిక్కవోలు, పందలపాక, ఆర్ ఎస్ పేట , రంగంపేట మండలం దొడ్డిగుంట, రాయవరం మండలం రాయవరం గ్రామాలలోని మూలారెడ్డి విగ్రహాల వద్ద నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి,కూటమి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి మూలారెడ్డి చేసిన కృషిని కొనయాడారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని పరిశీలించిన ఎంపిడివో ఏవివి.కుమార్



అడ్డతీగల,(జిఎస్ బి వార్త) ఆగస్టు1: అడ్డతీగల మండలంలోని దుచ్చర్తి గ్రామ పంచాయతీతో పాటు డి.రామవరం గ్రామంలో జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో ఏవివి. కుమార్ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా పింఛను పంపిణీ ప్రక్రియను పరిశీలించి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ప్రతి నెల1వ తేదీన ఇంటి వద్దకే పింఛను అందుతున్నదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అమరావతి నుంచి వచ్చే ఐవిఆర్ఎస్ కాల్స్‌కు ప్రతి పింఛనుదారుడు తప్పనిసరిగా స్పందించాలని సూచించారు. పింఛను పంపిణీ అధికారులు ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఐవిఆర్ఎస్ కాల్స్ పై స్పష్టమైన అవగాహన కల్పించాలని, పింఛన్ల పంపిణీలో ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని ఎంపిడివో ఆదేశించారు.ప్రతి లబ్ధిదారుడి ఇంటి వద్దకే పింఛను అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు పంపిణీ అధికారులు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని పంచాయతీ అభివృద్ధి అధికారులు,పింఛను పంపిణీ అధికారులకు సూచించారు. మండలంలో మొత్తం 89.72 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపిడివో తెలిపారు.మిగిలిన పింఛన్లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## నేడు బలబద్రపురంలో బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు

అనపర్తి ఆగస్టు 1 ( జి ఎస్ బి వార్త ) నియోజకవర్గంలోని బలభద్రపురం ఫంక్షన్ హాల్ లో ఆదివారం అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి వర్ధంతి సందర్భంగా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ ,ఫ్రీ మెడికల్ క్యాంప్ ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే కార్యాలయం నుండి ప్రకటన వెలబడింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మూలారెడ్డి స్మారక పురస్కారాలు మాజీ ముఖ్యమంత్రి,,బిజెపి నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అందచేయడం జరుగుతుందని వివరించారు.

## ప్రజా ధర్బార్ లో ఎమ్మెల్యే వినతులు స్వీకరణ



పెద్దాపురం, ఆగస్టు 1, జి ఎస్ బి వార్త : పెద్దాపురం పట్టణంలో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకుని వారినుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని ప్రాధాన్యతగా తీసుకుని, వాటి త్వరిత పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, మొయిళ్ళ కృష్ణమూర్తి, నూనె రామారావు, బడుగు శ్రీకాంత్, సాల్మన్ రాజ్, దేవళ్ళ సతీష్, జలధాని సుబ్రహ్మణ్యం, బోస్, ఏసు బాబు, రేలంగి వెంకటరావు, బొందల రామలక్ష్మీ, కొల్లి సునీత, గుత్తుల సూర్యవతి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం రెండేళ్ల జనరంజకమైన పాలన

### అహర్నిశలు అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు – 1 : తెలుగుదేశం పార్టీది రెండేళ్ళ జనరంజకమైన పాలనని, అహర్నిశలు అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. శనివారం అన్నవరంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు.అందరి సంక్షేమం కోసం అలపెరుగని పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు నియోజకవర్గంలో ఏ పల్లెకెళ్ళినా, ఏ వాడకెళ్ళిన మహిళలు పెద్ద ఎత్తున అభివృద్ధి ప్రదాయిని వరుపుల సత్యప్రభకు ఎదురెళ్ళి జనం నీరాజనాలు పట్టుచున్నారు.రెండేళ్ళ నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం పేరుతో నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికి వెళ్ళి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం అన్నవరం గ్రామమంతా పండుగలా "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి, వారి సమస్యలను నేరుగా తెలుసుకునే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం చేపట్టిందన్నారు.ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు, స్థానిక అవసరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయా ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామంలో మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. సూపర్ సిక్స్ హామీలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు ప్రోత్సాహక పథకాలు, సామాజిక భద్రతా కార్యక్రమాలు ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. అదేవిధంగా అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం, నూతన పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన, గ్రామ అభివృద్ధి పనులు, రక్షిత త్రాగునీరు, నూతన రహదారుల ఏర్పాటు తదితర ఎన్నో అభివృద్ధి పనులు ఈ రెండేళ్ళలో జరిగాయన్నారు.గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, పేదలు, సంప్రదాయ వృత్తిదారులు, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు, దేవస్థానం పాలకమండలి సభ్యులు పర్వత సురేష్, రాష్ట్ర రోడ్లు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి),బద్ది రామారావు,కొయ్యా రమణ,మండల మాజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్యనారాయణ,మెరపల నరసయ్య, రాజాల చిట్టిబాబు, మద్దు వీరబాబు, పసుపులేటి చక్రి,పలివెల సతీష్, కె. నేరుబాబు,బండారు సురేష్, ఐపిఎఫ్ కృష్ణ, అల్లు సత్తిబాబు,కడుపుకట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడకు నివాళులు

యు కొత్తపల్లి ఆగస్టు1(జి ఎస్ బి వార్త )కొత్తపల్లిలో మాజీ మంత్రి,కాపు ఉద్యమనేత స్వర్గీయ ముద్రగడ పద్మనాభం కు నివాళులర్పించారు.వైకాప మండల కన్వీనర్ ఆనాల సుదర్శన్ ఆధ్యర్యంలో రావు చిన్నారావు కార్యాలయంలో ముద్రగడ పద్మానాభం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కారే శ్రీనివాస్ వెంగళ సుబ్బారావు మేరుగు ఎల్లాజీ కారే కిరణ్,గోపి హరిబాబు, మేడిది సత్యనారాయణ,జ్యోతుల వెంకట్రాజు,జ్యోతుల సత్యనారాయణ, రాపర్తి శ్రీనివాస్ బొందు రాంబాబు, ఉమ్మడి శ్యాము, కుక్కల వెంకటరమణతదితరులు ముద్రగడకు నివాళులు అర్పించారు



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## ‘న్యూటన్స్ థర్డ్ లా’ మూవీ రివ్యూ




‘న్యూటన్స్ థర్డ్ లా’ మూవీ రివ్యూ నటీనటులు: సుమంత్, త్రినాథ్ వర్మ, రవివర్మ, షెల్లీ కుమార్, నేహా పఠాన్, జగపతిబాబు, అవసరాల శ్రీనివాస్ తదితరులు సంగీతం: సింజిత్ ఎర్రమిల్లి ఛాయాగ్రహణం: వేదవ్యాస్ నిర్మాత: హరీష్ రచన-దర్శకత్వం: రాజేష్ కర్ణ అప్పుడప్పుడూ ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తుంటాడు సీనియర్ హీరో సుమంత్. గత ఏడాది ‘అనగనగా’ అనే మంచి సినిమా చేశాడు. కానీ అది ఓటీటీకే పరిమితమైంది. ఇప్పుడు ‘న్యూటన్స్ థర్డ్ లా’ అనే థ్రిల్లర్ మూవీతో థియేటర్ ప్రేక్షకులను పలకరించాడు. ప్రోమోలతో ఆసక్తి రేకెత్తించిన ఈ చిత్రం.. ప్రేక్షకులను మెప్పించిందా? తెలుసుకుందాం పదండి.

కథ: 2026లో డేవిడ్ (అవసరాల శ్రీనివాస్) అనే బిగ్ షాట్ కు ఎవరో న్యూటన్స్ థర్డ్ లా అనే ఒక పుస్తకాన్ని కొరియర్లో పంపిస్తారు. ఆ పుస్తకంలో 1999లో జరిగిన ఓ వాస్తవ కథ ఉంటుంది. కూతురితో కలిసి రాత్రి పూట రోడ్డు మీద నడుస్తుంటే ఓ కార్ వచ్చి ఢీకొట్టడంతో జ్యోతి (నేహా పఠాన్) చనిపోతుంది. మరోవైపు వర్తమానంలో కొన్ని రోజులకే వినయ్(త్రినాథ్ వర్మ) బిల్డింగ్ మీద నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటాడు. వినయ్ కేసును విచారించడానికి పోలీసాఫీసర్ వాసుదేవ్(సుమంత్) వస్తాడు. పోస్టుమార్టం రిపోర్టులో వినయ్ ఆత్మహత్య చేసుకోలేదు.. తనది హత్య అని తేలుతుంది. వినయ్ చనిపోయేముందు ఏదో తప్పు చేసాడని.. అదేంటో కనిపెట్టాలని వాసుదేవ్ ప్రయత్నిస్తాడు. అలాగే వినయ్ తల్లితండ్రులు కూడా తన దగ్గర ఏదో దాస్తున్నారని కనిపెడతాడు. మరి జ్యోతి యాక్సిడెంట్ కేసుకి, వినయ్ హత్యకి ఏమైనా సంబంధం ఉందా? ఈ మరణాల వెనుక ఎవరైనా ఉన్నారా? వినయ్ చనిపోయేముందు ఏం తప్పు చేసాడు? వినయ్ తల్లిదండ్రులు ఏం దాస్తున్నారు? న్యూటన్స్ థర్డ్ లా బుక్ ఎవరు రాశారు? అది డేవిడ్ కి ఎందుకు పంపారు? స్టీఫెన్ మెర్క్యూరీ (జగపతిబాబు)కి ఈ వ్యవహారాలకు సంబంధం ఏంటి అనేది మిగతా కథ.

కథనం - విశ్లేషణ: ఓటీటీ విప్లవం తర్వత మన ప్రేక్షకులు మలయాళం థ్రిల్లర్లకు బాగా అలవాటు పడ్డారు. ఇక్కడ ఏదైనా థ్రిల్లర్ సినిమా తెరకెక్కినా మలయాళం సినిమాలతోనే పోల్చుతున్నారు. అందుకే మన ఫిలిం మేకర్స్ కూడా థ్రిల్లర్ సినిమాలు తీసేటపుడు ఆ చిత్రాలనే ఫాలో అవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. అక్కడ రెండు- రెండున్నర గంటల నిడివితో ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ సినిమాలు తీస్తే.. గంటన్నర పాటు ఒకలా కథను నడిపించి.. కొన్ని చోట్ల బాగా సాగదీసి.. చివర్లో ఒక్కసారిగా ట్విస్టుల మీద ట్విస్టులిచ్చి కథను ఊహించని విధంగా ముగిస్తుంటారు. ప్రేక్షకులకు షాకిస్తుంటారు. ‘న్యూటన్స్ థర్డ్ లా’ కూడా అచ్చం ఇలాగే సాగే సినిమా. ఐతే చివరి 20 నిమిషాలు సర్ప్రైజులు.. షాకులతో బాగానే అనిపిస్తుంది కానీ... అప్పటి వరకు ఎదురు చూడడం మాత్రం సహనానికి పరీక్షే. థ్రిల్లర్ సినిమాలకు స్క్రీన్ ప్లే అత్యంత కీలకమైన అంశం. ముఖ్యంగా ఇన్వెస్టిగేషన్ తో నడిచే సస్పెన్స్ థ్రిల్లర్లకు ఆసక్తికర కథనం తోడైతే ఆ జానర్ లవర్స్ బాగా ఎంజాయ్ చేస్తారు. ఐతే ఈ స్క్రీన్ ప్లే కొంచెం తెలివిగా.. ప్రేక్షకులను థ్రిల్ చేసేలా ఉండాలి. అంతే తప్ప.. అతి తెలివి చూపించేలా ఉంటే కష్టం. కథ కోసం ట్విస్టులే తప్ప.. ట్విస్టుల కోసం కథ అన్నట్లుగా ఉన్నా ఇబ్బందే. ‘న్యూటన్స్ థర్డ్ లా’ ఇలాగే అనిపిస్తుంది. ‘న్యూటన్స్ థర్డ్ లా’ కథ ఔట్ లైన్ ఎంతో ఆసక్తికరంగా అనిపించేదే. కానీ ఆ కథను తెరపై ఎగ్జిక్యూట్ చేసిన విధానం అనుకున్నంత ఆసక్తికరంగా లేదు. ఈ కథ ఆరంభంలో ఎన్నో ప్రశ్నలు తలెత్తుతాయి. వాటికి చివర్లో ఇచ్చిన సమాధానాలు బాగున్నాయి. డాట్స్ కనెక్ట్ చేసిన తీరు బాగుంది. ‘ప్రతి చర్యకూ ప్రతిచర్య ఉంటుంది’ అనే న్యూటన్స్ థర్డ్ లాను కథగా చెప్పిన విధానం ఆకట్టుకుంటుంది. కానీ ఈ అంశాలు ఓకే అనిపించినా.. ఈ సినిమా ఎక్కువ సమయం అనాసక్తికరంగా సాగడం వల్ల ప్రేక్షకులను అనుకున్నంతగా ఎంగేజ్ చేయలేకపోయింది. న్యూటన్స్ థర్డ్ లా’కు అతి పెద్ద మైనస్ ఇన్వెస్టిగేషన్ సీన్లు. ఏమంత క్యూరియాసిటీ కలిగించకుండా.. విపరీతమైన సాగతీతగా అనిపించే ఆ సీన్లు సినిమా ఫ్లోను దెబ్బ తీశాయి. ఈ కథను ఆరంభించిన తీరు బాగుంది. ముగింపూ ఆకట్టుకుంటుంది. కానీ మధ్యలో మాత్రం అసహనం తప్పదు. డేవిడ్ అనే వ్యక్తికి పుస్తకం రావడంతో ఆ బుక్కేంటి.. అది అతడికి ఎవరు పంపారు? ఎందుకు పంపారు? అది చూసి డేవిడ్ ఎందుకు భయపడ్డాడు అనే ప్రశ్నలతో సినిమా మొదలవుతుంది. ఇక కథలోకి వెళ్ళగానే జ్యోతి యాక్సిడెంట్- వినయ్ సూసైడ్ వెంటవెంటనే చూపించి ఈ రెంటి మధ్య కనెక్షన్ ఏంటా అనే ఆసక్తి కలిగించారు. కానీ తర్వాత వాసుదేవ్ ఎంట్రీ నుంచి ఇన్వెస్టిగేషన్ సీన్లు మాత్రం సాగదీశారు. ప్రథమార్ధంతో రేకెత్తిన ప్రశ్నలకు సమాధానాల కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తుంటే.. మధ్యలోకి మరో ఫ్లాష్ బ్యాక్ వస్తుంది. అది కూడా సాగతీతగానే అనిపిస్తుంది. ఆ ఫ్లాష్ బ్యాక్ తో మరి కొన్ని ప్రశ్నలు తలెత్తుతాయి. అన్ని ప్రశ్నలకు సమాధానాలను చివరి పావుగంటలో ఒకదాని తర్వాత ఒకటి హడావిడిగా రివీల్ చేస్తారు. కానీ కొంచెం కన్ఫ్యూజన్ తప్పదు. అది చాలదని ముగింపులో వాసుదేవ్ గురించి ఏదేదో చెప్పి కథని ఎటెటో తీసుకెళ్లడంతో ఇంకాస్త గందరగోళం తప్పదు. కథ అక్కడికి పూర్తయినా సంబంధం లేకుండా పార్ట్-2కి లీడ్ ఇచ్చారు. ఇది సింపుల్ గా ఓ ఫ్లాష్ బ్యాక్, ఇన్వెస్టిగేషన్ తో నడిపించే కథ. కాకపోతే దర్శకుడు ఎక్కువ తెలివిని ఉపయోగించి వర్తమానం-గతం మధ్య సన్నివేశాలను చూపిస్తూ కన్ఫ్యూజింగ్ గా స్క్రీన్ ప్లేను రాసుకున్నారు. ప్రేక్షకుల బుర్రలకు పరీక్ష పెట్టాలని చూశారు కానీ.. ఆ వ్యవహారం కాస్తా అసహనం కలిగించేలా తయారైంది. ఓవరాల్ గా చెప్పాలంటే ‘న్యూటన్స్ థర్డ్ లా’ విషయం ఉన్న సినిమానే. కానీ ఆసక్తికర కథను పకడ్బందీగా చెప్పకపోవడంతో ఆశించిన అనుభూతిని ఇవ్వలేకపోయింది.

నటీనటులు: సటిల్డ్ గా నటించే పాత్రలంటే సుమంత్ కు కొట్టిన పిండే. క్రైమ్ కేసును ఇన్వెస్టిగేట్ చేసే పోలీస్ పాత్రలో అతను కూల్ గా నటిస్తూ ఆకట్టుకున్నాడు. ‘కమిటీ కుర్రాళ్ళు’ సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న త్రినాథ్ వర్మ ఈ సినిమాలో ముఖ్య పాత్రలో మంచి పెర్ఫామెన్స్ ఇచ్చాడు. త్రినాథ్ వర్మ ఫ్రెండ్ పాత్ర చేసిన గౌతమ్ పండిట్ కూడా ఆకట్టుకున్నాడు. వినయ్ తల్లి పాత్రలో నటించిన షెల్లీ కుమార్ బాగా నటించింది. నేహా పఠాన్ కాసేపే కనిపించినా మెప్పించింది. జగపతి బాబుది అతిథి పాత్రలా అనిపిస్తుంది. ఆయన నటన ఓకే. అవసరాల శ్రీనివాస్.. రవివర్మ.. హరిణి రావు.. మిగిలిన నటీనటులు వారి పాత్రల్లో పర్వాలేదు అనిపించారు. సాంకేతిక వర్గం: పరిమిత బడ్జెట్లో తెరకెక్కినప్పటికీ ‘న్యూటన్స్ థర్డ్ లా’ లో నిర్మాణ పరంగా మంచి క్వాలిటీ కనిపిస్తుంది. సినిమా సాంకేతికంగా బాగుంది. వేదవ్యాస్ విజువల్స్ ఆకట్టుకుంటాయి. జానర్ శైలికి తగ్గట్లు సినిమా అంతా కాస్త డార్క్ టోన్లో ఉంటుంది. సింజిత్ ఎర్రమిల్లి బీజీఎం థ్రిల్లర్ సినిమాల శైలికి తగ్గట్లుగా సాగింది. పాటలు మాత్రం బాగాలేవు. దర్శకుడు రాజేష్ కర్ణ ఎంచుకున్న ఐడియా బాగుంది. కొన్ని స్క్రీన్ ప్లే లాక్స్ బాగున్నాయి. థ్రిల్లర్ సినిమాల్లో ఉండాల్సిన వేగం ఈ సినిమాలో కనిపించదు. అక్కడక్కడా కొన్ని మెరుపులున్నా.. ముగింపు బాగున్నా.. ఓవరాల్ ఎగ్జిక్యూషన్ అంత ఆసక్తికరంగా లేదు.



పసుపు రంగు దుస్తుల్లో ఇస్తాంబుల్ నగరంలో మెరిసిపోతున్న అందాల తార షామా సికిందర్

## నాగార్జున BB ‘దశావతారం’కు ముహూర్తం ఫిక్స్




హిందీ ప్రేక్షకులను రెండు దశాబ్దాలుగా అలరిస్తున్న బిగ్‌బాస్ రియాల్టీ షో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చి దశాబ్ద కాలం అవుతుంది. మొదటి సీజన్‌కు ఎన్టీఆర్ హోస్ట్‌గా వ్యవహరించగా, రెండో సీజన్‌కు నాని హోస్టింగ్ చేశాడు. ఇక మూడవ సీజన్ నుంచి వరుసగా ఏడు సీజన్‌లకు, మధ్యలో ఒక ఓటీటీ సీజన్‌కు నాగార్జున హోస్టింగ్ చేశాడు. ఇప్పుడు తెలుగు బిగ్‌బాస్ 10వ సీజన్‌కి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏడు రెగ్యులర్ సీజన్‌లు, ఒక ఓటీటీ సీజన్‌కు హోస్టింగ్ చేసిన నాగార్జున ఇప్పుడు తన 9వ సీజన్‌కు హోస్టింగ్‌కు రెడీ అవుతున్నాడు. తెలుగు బిగ్‌బాస్‌కు ఉన్న క్రేజ్‌ను స్టార్ మా ఫుల్‌గా వాడేసుకుంటుంది. బిగ్‌బాస్ కి సన్నాహకం అన్నట్లుగా అగ్నిపరీక్షను ఈ సీజన్ కోసం నిర్వహించారు. పెద్ద ఎత్తున ఔత్సాహికులు బిగ్‌బాస్‌లో పాల్గొనేందుకు ఆసక్తి చూపించారు. ముందుకు వచ్చి తమ ఆడిషన్స్‌ను ఇచ్చినట్లుగా స్టార్ మా ప్రకటించింది. స్టార్ మాలో బిగ్‌బాస్ అగ్నిపరీక్ష.. బిగ్‌బాస్ అగ్నిపరీక్ష ను ఈ నెలలో స్టార్ మా టెలికాస్ట్ చేయబోతుంది. ఇప్పటికే షూటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆగస్టు రెండు లేదా మూడో వారంలో అగ్నిపరీక్షను స్టార్ మా లో టెలికాస్ట్ చేస్తారనే వార్తలు వస్తున్నాయి. అగ్ని పరీక్షలో నెగ్గిన వారికి బిగ్‌బాస్‌లో అవకాశం ఉంటుంది. మొత్తానికి తెలుగు బుల్లి తెర ప్రేక్షకులకు బిగ్‌బాస్ సందడి మొదలు అయింది. ఇక బిగ్‌బాస్ ఈసారి పదవ సీజన్ కనుక దశావతారం అనే ట్యాగ్ లైన్‌ను పెట్టారు. ఇటీవల అన్నపూర్ణ స్టూడియోలో బిగ్‌బాస్ సెట్ నిర్మాణం ప్రారంభం అయింది. అంతే కాకుండా మరో వైపు నాగార్జున మీద బిగ్‌బాస్ 10 కి సంబంధించిన ప్రోమో సైతం చిత్రీకరణ చేశారని వార్తలు వస్తున్నాయి. ఒకటి రెండు వారాల్లో ఆ ప్రోమో వదలబోతున్నారు. అంతే కాకుండా అగ్ని ప్రరీక్షకు సంబంధించిన ప్రోమోలోను నాగార్జున కనిపించబోతున్నట్లుగా స్టార్ మా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. తెలుగు బిగ్‌బాస్ సీజన్ 10... అగ్ని పరీక్షను ఈ నెలలోనే ప్రారంభించి, బిగ్‌బాస్ సీజన్ 10 దశావతారంను సెప్టెంబర్ నుంచి ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు జరుగుతున్నాయని సమాచారం అందుతోంది. ఇప్పటికే బిగ్‌బాస్ 10 లో పాల్గొనబోతున్న సెలబ్రిటీల జాబితా రెడీ అయింది. సినిమా ఇండస్ట్రీ, టీవీ ఇండస్ట్రీ, సోషల్ మీడియా ద్వారా దాదాపుగా 25 మందిని ఎంపిక చేయడం జరిగింది. అందులోంచి మొదటగా 10 మందిని ఎంపిక చేసి సీజన్ 10 లో కంటెస్టెంట్స్‌గా లోనికి పంపించబోతున్నారు. మూడు లేదా నాలుగు వారాల తర్వాత మరికొందరిని పంపిస్తారని తెలుస్తోంది. మొత్తానికి ఈసారి వెరైటీగా ఒకసారి పది మందిని, మరోసారి పది మందిని హౌస్‌లోకి పంపే విధంగా స్క్రిప్ట్ రెడీ అవుతుందని తెలుస్తోంది. అందులో సామాన్యులు ఎంత మంది ఉంటారు, అగ్ని పరీక్ష ద్వారా ఎంపిక అయిన వారు ఎప్పుడు వెళ్తారు అనే విషయాలు ముందు ముందు తెలిసే అవకాశం ఉంది. బిగ్‌బాస్ దశావతారంలో నాగార్జున... నాగార్జున ఒక వైపు తన 100వ సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే ఆ సినిమా షూటింగ్ సగానికి పైగా పూర్తి అయిందని, మిగిలిన సగం షూటింగ్ పూర్తి చేసి సినిమాను ఇదే ఏడాదిలో విడుదల చేయాలని భావిస్తున్నారు. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. నాగ్ 100వ సినిమా సూపర్ హిట్ ఖాయం అని అక్కినేని ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు. అదే సమయంలో నాగ్ బిగ్‌బాస్ దశావతారం సైతం భారీ విజయం సాధించబోతుందని, ఇప్పటి వరకు బిగ్‌బాస్ చరిత్రలో రాని రేటింగ్ సీజన్ 10 కి రాబోతుందనే విశ్వాసంను అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి బిగ్‌బాస్ సీజన్ 10 దశావతారంతో నాగార్జున సెప్టెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు అనేది కన్ఫర్మ్. ఇప్పటికే కొందరి కంటెస్టెంట్స్ పేర్లు ప్రచారం జరుగుతున్నాయి. కానీ స్టార్ మా నుంచి సీజన్ 10 ప్రారంభం రోజు మాత్రమే అధికారిక ప్రకటన రానుంది. అప్పటి వరకు వచ్చే పేర్లన్నీ ఊహాగానాలు మాత్రమే.



తనదైన శైలిలో ప్రజ్ఞా జైస్వాల్

GODAVARI BHAVISHATH

VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

# Assam Flood Death Toll Rises to 80, Over 1.92 Lakh Affected



Guwahati: The death toll in the Assam floods has risen to 80, with two fresh deaths reported, while more than 1.92 lakh people have been affected across five districts, according to the Disaster Reporting and Information Management System (DRIMS) report as of July 31. The flood-affected districts are Sivasagar, Golaghat, Jorhat, Nagaon and Charaideo, where 379 villages have been impacted. Of the two new deaths, one was recorded in Sivasagar and the other in Charaideo.

The DRIMS report said that 1,92,799 people have been affected by the floods, while 15,430 hectares of crop area have also been impacted. No urban flooding has been reported in any district, according to the report. Till July 30, 78 people had lost their lives. Earlier on Friday, Assam Chief Minister Himanta Biswa Sarma expressed gratitude to industrialist Gautam Adani for contributing Rs 11 crore to the Chief Minister's Relief Fund to support relief and rehabilitation efforts for people affected by floods in the state.

In a post on X, Sarma said the contribution would strengthen the state government's efforts to assist flood-affected families. "I was heartened to learn that Shri Gautam Adani Ji has made an online contribution of Rs 11 crore to the Chief Minister's Relief Fund to strengthen our efforts to assist those affected by the Assam floods," Sarma said. The Chief Minister said Adani had also been mobilising resources to support relief efforts for thousands of affected families on the ground.

Praising the contribution, Sarma said, "His genuine affection for the people of Assam and his instinct to stand by them in their hour of need are truly commendable." Sarma also assured that every rupee contributed to the Chief Minister's Relief Fund would be utilised with "utmost care, integrity and accountability" to help rebuild the lives of those affected by the floods. "My sincere appreciation to Adani for standing firmly with the people of Assam," he added.

Meanwhile, actor Kartik Aaryan has also contributed Rs 1 crore to the Assam Chief Minister's Relief Fund to support flood relief efforts in the state. Thanking the actor for his contribution, the Chief Minister described the gesture as "heartening" and said it would help people affected by the floods. The Muslim Rashtriya Manch (MRM) has also announced financial assistance for flood-affected people in Assam. National Convener of MRM Shahid Sayeed said that during an emergency meeting of the organisation's six-member Core Team held at Kalam Bhavan in New Delhi, it was unanimously decided that the MRM would contribute to the Assam Chief Minister's Relief Fund and intensify its efforts to provide relief to flood-affected communities.

## Amarnath Yatra Suspended From Jammu As Rain Hampers Highway Restoration



Jammu: Amarnath Yatra was suspended from the Bhagwati Nagar base camp here on Saturday as the 250-km strategic Jammu-Srinagar National Highway remained closed for the second consecutive day, due to incessant rain, officials said. No fresh batch of pilgrims was allowed to leave the Jammu base camp for the Kashmir Valley due to repair work underway on the Ladha-Samroli stretch of the highway in Udhampur district, they said.

Both sides of the highway (NH44), the only all-weather road linking the Kashmir Valley with the rest of the country, were shut to traffic on Friday shortly after the passage of the Amarnath Yatra convoy to repair the damage caused by rain last week. Fresh spells of rain have since disrupted the operations, leaving the road surface slushy, muddy and extremely slippery. Light to moderate rainfall have been witnessed across parts of Ramban and Udhampur districts. Meanwhile, the Shri Amarnath Ji Shrine Board (SASB) shifted the Yatra registration and token distribution counters from the Tawi Riverfront to the Bhagwati Nagar base camp following a decline in the number of pilgrims coming to Jammu. The Tawi Riverfront had been developed as a centralised mega-facility for offline registration, token distribution, e-KYC verification and RFID issuance for Amarnath pilgrims.

With the pilgrim influx tapering off, the registration facilities have now been consolidated at the Bhagwati Nagar base camp, the officials said. Since July 3, when the yatra began, around 4.5 lakh devotees have so far visited the cave shrine housing the naturally formed ice lingam in south Kashmir Himalayas. The yatra is scheduled to conclude on August 28 that coincides with Raksha Bandhan.

# Rahul Gandhi Arrives in Chennai to Address Grassroot Congress Leaders



Chennai: Congress leader Rahul Gandhi arrived in Tamil Nadu on Saturday morning, to interact with party office-bearers as part of its grassroots rejuvenation initiative "Sangathan Srijan Abhiyan". The Lok Sabha Opposition Leader Rahul Gandhi is set to address panchayat-level office bearers in a venue at Chengalpattu in Chennai. Addressing reporters here on Friday, AICC general secretary and Tamil Nadu in-charge Ghulam Ahmad Mir and TNCC president B Manickam Tagore said Gandhi would address office-bearers at nearby Mamallapuram on the valedictory of the 10-day training camp (July 23-August 1) for District Congress Committee presidents.

Gandhi reached Chennai by 11 am and headed straight to the party event at the seashore town here and is set to return to Delhi by 6 PM from Chennai. The training camp for the DCC presidents is an initiative aimed at strengthening the party at the grassroots under the Sangathan Srijan Abhiyan (SSA). Rahul To Not To Meet CM Vijay Asked about the scope for Gandhi meeting Chief Minister C Joseph Vijay, Tagore clarified that the top leader's Chennai programme was organisational in nature. Congress is part of the TVK-led coalition Cabinet. The TNCC chief said: "This is strictly an organisational meeting." During such programme interactions, Rahul spends nearly six hours with the district presidents in each state to discuss the future plans and the organisation. Further, he said: "This is a travel schedule related solely to the organisation... his time is meant to be spent entirely with the district presidents." Ahmad Mir said: "Rahul Gandhi will have a detailed interaction with the DCC presidents and their families also. Therefore, this is important so far as strengthening the party organisation at the grassroots is concerned... Our national leader may meet some senior Congress leaders also before leaving the city." State Tourism Minister and Congress legislature party leader S Rajesh Kumar said he interacted on Friday with the district presidents, who were appointed under the SSA. In a statement, the minister said that SSA was a historic effort aimed at shaping the Congress party into a robust popular movement for the future. Gandhi is visiting to "enthuse cadres and devise new political strategies," the TNCC said in a statement adding "Let the new India's history begin from Tamil Nadu."

# Adityanath Hails Asmita Dey For 1st-ever Judo Gold Win At CWG

Lucknow: Greetings pour in for Asmita Dey, who won India its first-ever gold in judo at the Glasgow Commonwealth Games, with Uttar Pradesh Chief Minister Yogi Adityanath paying tribute to "Maa Bharati".In a post on X in Hindi late on Friday, Adityanath said, "Heartiest congratulations to Sub-Inspector Asmita Dey of @Uppolice for bringing glory to 'Maa Bharati' on the global stage by winning the gold medal in the women's 48kg judo event at #CWG2026!"

The chief minister said every Indian takes pride in Dey's achievement, which stands as an inspiring symbol of indomitable courage, discipline, determination, and hard work of Indian women. Deputy Chief Minister Keshav Prasad Maurya on X praised Dey for her hard work and "unwavering determination". Brajesh Pathak, the other deputy chief minister, wished her a bright future. Director General of Police Rajeev Krishna hailed Dey for bringing glory to the Uttar Pradesh Police. "By becoming the first Indian judoka to win a Commonwealth Games gold medal, she has scripted history through unwavering commitment, discipline and excellence," he wrote on X. The police chief said that Dey's achievement also reflects the chief minister's support for sporting talent through the UP Police sports quota.



\Dey on Friday became the first-ever Indian judoka to win a gold medal at the Commonwealth Games, as she produced a spirited comeback to clinch the women's 48kg title, defeating Canada's Heidi Quach in a dramatic golden score contest. Ever since the introduction of judo as a medal sport in CWG in 1990 in Auckland, Indian judokas have won medals at all editions, but never secured a top-of-the-podium finish. The 23-year-old Tripura native found herself on the backfoot early in the final after conceding a yuko and then receiving a penalty, allowing Quach to take control of the bout. But she responded brilliantly, attacking with greater intent and levelling the scores at 1-1 shortly after the midway stage of the four-minute contest. Maintaining her composure under pressure, Dey launched a decisive attack in sudden-death overtime and earned another yuko to seal a memorable victory.

# Ceuta Migrant Crisis: 57 Dead, Thousands Return Voluntarily

CEUTA, Spain: Tens of thousands of migrants who crossed into Spain's tiny Ceuta territory returned voluntarily to Morocco on Friday, a day after the influx triggered chaos in the North African city and reignited the immigration debate in Europe and beyond. At least 57 migrants died on the journey. Ceuta's president put the number of migrants at 60,000, which was equivalent to 70% of the territory's population. But most of them soon went back, the Spanish government said, after the sudden arrival of so many people sparked a humanitarian crisis. Some migrants swam several miles through the sea and faced down authorities who tried to turn them back with water cannons, tear gas and warning shots. Those who died included some who drowned or were killed in a stampede to cross a breakwater barrier near a border checkpoint. Spain deployed its armed forces and additional police to restore order in Ceuta, which sits on the Strait of Gibraltar at the entrance to the Mediterranean Sea and has been a Spanish possession since 1580. On the Moroccan side of the border, security forces clashed with migrants. The chaos also had ripple effects abroad, with Italy and France pledging to tighten their controls on people arriving from Spain. "The situation that Ceuta is going through is absolutely unsustainable," Ceuta President Juan Jesús Vivas told journalists. Meanwhile, migrants from Morocco also attempted to cross into Melilla, Spain's other territory at the tip of North Africa, where they clashed with police. Spanish prime minister condemns border breach Spanish Prime Minister Pedro Sánchez visited Ceuta on Friday and condemned the border breach, which he described as "a violation of Spain's territorial integrity." Sánchez blamed human smugglers for the crisis, saying they "deceive so many young people and ultimately lead many of them to their deaths," whether in the ocean or in the city. The Spanish Interior Ministry released its own figures shortly after Vivas spoke, estimating that some 50,000 people had crossed from Morocco since Thursday. It added that 48,300 had already returned to Morocco by Friday evening, with hundreds more going back by the hour. Rachid Sbihi, who leads a local workers association representing Civil Guard officers, described the situation as a "serious humanitarian crisis," saying thousands of migrants, including unaccompanied children, were left sleeping in parks and on sidewalks, while others roamed the streets aimlessly. "It's chaotic," Sbihi said. The Moroccan Interior Ministry did not respond to a request for comment on the migrant figures released by the Spanish authorities. European Commission President Ursula von der Leyen said the images from Ceuta were "unacceptable." "We cannot allow anyone to come to our Union without abiding by our rules," she said Friday in an online statement. "Dangerous crossings must stop immediately. Smuggling networks must be dismantled. And returns must be swift, as our rules allow."

# ప్రతి రోజూ ఉదయం మెంతి నీరు తాగితే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?



ప్రతి ఒక్కరి ఇంట్లోని వంట గదిలో ఉండే పోపు గింజల్లో మెంతి గింజలు ఒకటి. ఇవి ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే వీటి గింజలను నీళ్లలో నానబెట్టి ఆ నీరు ప్రతి రోజూ ఉదయం తాగడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయంట. జుట్టు పెరుగుదలకు మెంతి నీరు చాలా మంచిది. ఎందుకంటే? మెంతుల్లో ప్రోటీన్, నికోటినిక్ వంటివి ఎక్కువ మోతాదులో ఉంటాయి. అందువలన ఇవి జుట్టు మూలాలను బలోపేతం చేసి, జుట్టు రాలడాన్ని నివారించడానికి సహాయపడతాయి. అంతే కాకుండా జుట్టు తెల్లబడటం, చుండ్రు, దురద వంటి సమస్యలను కూడా తగ్గించగలంట. అందుకే జుట్టు సమస్యలతో బాధ పడే వారు ఈ నీరు తాగడం మంచి ఎంపిక.

మెంతి నీరు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. వీటిలో గెలాక్టోమన్నన్ వంటి కరిగే ఫైబర్ ఉంటుంది, ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. . అందుకే డయాబెటీస్ సమస్యతో బాధపడే వారు తమ డైట్‌లో మెంతి నీరు చేర్చుకోవడం చాలా మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

అలాగే బరువు తగ్గాలి అనుకునే వారు తమ రోజును మెంతి నీటితో ప్రారంభించడం వలన సులభంగా బరువు తగ్గవచ్చునంట. ఇందులో అధిక ఫైబర్ ఉంటుంది. అందువలన ఇది కడుపు నిండిన అనుభూతిని కలిగించడమే కాకుండా జీవక్రియ సాఫీగా సాగేలా చేసి, శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను కరిగించడంలో సహాయపడుతుందంట. తద్వారా త్వరగా బరువు తగ్గ వచ్చును.

మెంతులలోని కరిగే ఫైబర్ జీర్ణవ్యవస్థకు ఒక ఏజెంట్ లాగా పనిచేస్తుంది. మెంతి నీటిని తాగడం వల్ల మీ జీర్ణక్రియ సాఫీగా సాగిపోయి, అజీర్ణం, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. అందువలన ప్రతి రోజూ మెంతినీరు తీసుకోవడం వలన ఇది మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది.

మెంతి నీరు ప్రతి రోజూ తాగడం వలన ఇది మహిళలను పీరియడ్స్ నొప్పి నుంచి బయటపడేలా చేస్తుంది. హార్మోన్లను సమతుల్యం చేసి, బుతుస్రావం సమయంలో వచ్చే నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అదే విధంగా ఇది అధికరక్తస్రావాన్ని కూడా తగ్గిస్తుంది.

# బజ్జీలు తింటే గ్యాస్ పట్టేస్తుందా..





బజ్జీలు, పకోడీలు అంటే ఇష్టపడని వారుండరు. సాయంత్రం వేళ వేడివేడి బజ్జీలు తింటుంటే ఆ మజానే వేరు. అయితే, వీటిని తిన్న తర్వాత చాలామందికి గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తూ ఉంటాయి. నూనెలో వేయించిన పదార్థాలు, ముఖ్యంగా శనగపిండితో చేసేవి జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది. ఈ సమస్యకు ఓ అద్భుతమైన చిట్కా ఉంది! బజ్జీ పిండిలో ఒక ప్రత్యేకమైన ఆకును కలిపితే, రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం రెండూ లభిస్తాయి. ఆ రహస్యం ఏంటి, ఆ ఆకు ఏమిటి, అది ఎలా పనిచేస్తుందో ఇప్పుడు చూద్దాం.

బజ్జీలు, పకోడీలు వంటి నూనెలో వేయించిన ఆహార పదార్థాలు (ఫ్రైడ్ ఫుడ్స్) చాలా రుచికరంగా ఉన్నప్పటికీ, కొందరికి గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యంగా శనగపిండి, నూనె అధికంగా ఉండటం వల్ల జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పట్టి, గ్యాస్ ఉత్పత్తికి కారణమవుతుంది. అయితే, ఈ సమస్యను తగ్గించడానికి ఒక అద్భుతమైన ఇంటి చిట్కా ఉంది: బజ్జీ పిండిలో లిలివాము ఆకు (అజ్వైన్ లీఫ్)లిలిను కలిపి చేయడం. వాము ఆకును బజ్జీలుగా వేసుకోవడం వల్ల రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం లభిస్తాయి

**వాము ఆకు వల్ల ప్రయోజనాలు**

వాము ఆకు (దీనిని కర్రపూరవల్లి లేదా ఒమవల్లి అని కూడా పిలుస్తారు) దాని ఔషధ గుణాలకు ప్రసిద్ధి. ఇది జీర్ణ సమస్యలను తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది.

**జీర్ణక్రియ మెరుగుదల:** వాము ఆకులో థైమోల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరిచి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీంతో ఆహారం త్వరగా జీర్ణమై గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి.

**కడుపు ఉబ్బరం తగ్గింపు:** ఇది కార్మినేటివ్ గుణాలను కలిగి ఉంటుంది, అంటే కడుపులో గ్యాస్ పేరుకుపోవడాన్ని నిరోధించి, ఉబ్బరాన్ని తగ్గిస్తుంది.

**యాంటీమైక్రోబయల్ గుణాలు:** వాము ఆకులో యాంటీబ్యాక్టీరియల్, యాంటీఫంగల్ లక్షణాలు కూడా ఉంటాయి, ఇవి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

**గొంతు, జలుబు ఉపశమనం:** ఇది శ్వాసకోశ సమస్యలకు కూడా మంచిది. జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి వాటికి వాము ఆకు రసం లేదా ఆకులను నేరుగా నమలడం ఉపశమనం కలిగిస్తుంది.

**బజ్జీలలో వాము ఆకు ఎలా ఉపయోగించాలి?**

నేరుగా పెద్ద వాము ఆకులను తీసుకుని, వాటిని శనగపిండి మిశ్రమంలో (ఉప్పు, కారం, కొద్దిగా బియ్యప్పిండి కలిపినది) ముంచి బజ్జీల మాదిరిగా వేసుకోవచ్చు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. ఇతర బజ్జీలు (ఉల్లిపాయ బజ్జీలు, మిర్చి బజ్జీలు) చేసేటప్పుడు, బజ్జీ పిండి కలిపేటప్పుడే కొన్ని వాము ఆకులను సన్నగా తరిగి గానీ, లేదా కొద్దిగా నలిపి గానీ పిండిలో కలపవచ్చు. ఇది బజ్జీలకు ఒక ప్రత్యేకమైన రుచిని ఇస్తుంది, అలాగే గ్యాస్ సమస్యను కూడా తగ్గిస్తుంది. ఇలా వాము ఆకును బజ్జీలలో చేర్చడం వల్ల నూనెలో వేయించిన ఆహారం వల్ల వచ్చే అసౌకర్యాన్ని తగ్గించుకోవచ్చు, అదే సమయంలో దాని అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

## అన్నవరంలో పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు - 1 : కాకినాడ జిల్లా అన్నవరంలో శనివారం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేపట్టారు. ఓవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం ఈరెండింటికీ సమప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని పెంచుకుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శనివారం అన్నవరంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జాతరను తలపించింది. స్థానిక నాయకులతోశఇంటింటికీ వెళ్ళి ఎమ్మెల్యే పెన్షన్లు పంపిణీ చేసారు. వృద్దులు, వికలాంగులు వితంతువుల ఆత్మీయ పలకరింపులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్నవారందరికీ సంక్షేమ పథకాలను వర్తింప చేస్తున్నామని ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను నిరాటంకంగా కొనసాగిస్తున్నామన్నారు. ఈసందర్భంగా గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా యూనిఫామ్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు, దేవస్థానం పాలకమండలి సభ్యులు పర్వత సురేష్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, నియోజకవర్గ నాయకులు అంబటి రాంబాబు, నియోజకవర్గ జనసేన కన్వీనర్ మేడిశెట్టి సూర్య కిరణ్, బద్ది రామారావు, మండల మజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్యనారాయణ, రాజాల చిట్టిబాబు, మడ్డు వీరబాబు, మత్తల మణ్ణియ్య, అల్లు సత్తిబాబు, గింజాల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితులకు రూ. పదివేలు పెన్సన్ అందజేత



అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు - 1 : కాకినాడ జిల్లా అన్నవరంలో కిడ్నీ బాధితులకు రూ. పదివేలు కొత్త పెన్సన్లు శనివారం కూటమి నాయకులు అందజేశారు. హరిజనపేటకు చెందిన డయాలసిస్ పేషెంట్లకు ఎన్టీఆర్ డయాలసిస్ పెన్సన్ల క్రింద 10,000/- రూపాయలను అందజేస్తుండగా, సిరికోట వీర రాఘవకు క్రొత్తగా మంజూరైన పెన్సన్ అందజేశారు. ఈసందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ కిడ్నీ బాధితులకు ఎన్టీఆర్ డయాలసిస్ పెన్సన్ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు పర్వత సురేష్, వెన్నా శివ, అంబటి రాంబాబు, బద్ది రామారావు, కొయ్యా రమణ, అన్నవరం నాయకులు బొమ్మిడి సత్యనారాయణ, వీర్ల సూరిబాబు, రాజాల చిట్టిబాబు, మడ్డు వీరబాబు, పలివెల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కరకుదురు జెడ్పీ పాఠశాలకు టేబుల్స్ బహుకరణ




పెదపూడి(జి ఎస్ బి వార్త) : పెదపూడి మండలం కరకుదురు ఎంప్లాయిస్ అసోసియేషన్ మొదటి కార్యక్రమంలో భాగంగా కరకుదురు హైస్కూల్ హెచ్‌ఎం కొరిక మేరకు నాలుగు టేబుల్స్ శనివారం కరకుదురు ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులకు అందజేశారు. అసోసియేషన్ సభ్యులు మర్రెడ్డి వీర్రాజు ఆర్థిక సహకారంతో పాఠశాలకు నాలుగు టేబుల్స్ అందజేయడం జరిగిందని ప్రెసిడెంట్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. 2026-27 టెన్త్ క్లాస్ విద్యార్థులను ఎప్పటికప్పుడు మోటివేట్ చేస్తూ, వాళ్ళకి మంచి గైడెన్స్ ఇస్తూ 2027 లో జరిగే పదో తరగతి ఎగ్జామ్స్ కరకుదురు విద్యార్థులు మంచి మార్కులు సాధించేలా మంచి ప్రయత్నం చేయాలనే ఉద్దేశంతో కరకుదురు ఎంప్లాయిస్ అసోసియేషన్ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులకు మంచి గైడెన్స్ ఇవ్వడం, ఆర్థికంగా సహకారం అందిస్తున్న అసోసియేషన్ సభ్యులు మర్రెడ్డి వీర్రాజుకి కరకుదురు ఎంప్లాయిస్ అసోసియేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కరకుదురు ఎంప్లాయిస్ అసోసియేషన్ రెండవ కార్యక్రమంగా గ్రామంలో ఎవరైతే ప్రభుత్వ ఉద్యోగం నిమిత్తం పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారో వారికి అవసరమైన ఆర్థిక సహకారంతో పాటు సరైన గైడెన్స్ ఇవ్వడానికి కరకుదురు ఎంప్లాయిస్ అసోసియేషన్ కృషి చేస్తుందని ఇందుకు అవసరమైన వారు మన అసోసియేషన్ ని సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరకుదురు ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు పాఠంశెట్టి లక్ష్మణరావు, సవరపు అజయ్, పుచ్చకాయల తేజ చౌదరి, పాఠంశెట్టి మల్లిశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

## సత్యదేవుని అన్నదానానికి పలువురి విరాళాలు రూ. 2 లక్షలు

దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవుని నిత్యన్నధాన ఫథకానికి శనివారం ఇరువురు దాతలు రూ. 2 లక్షలు విరాళంగా సమర్పించారు. విశాఖపట్నం కు చెందిన దేవాడ సతీష్ రూ. 105,000/- విరాళంగా అందజేసి ప్రతీ ఏడాది జులై 28 తేధీన తమ పేరున అన్నదానం జరిపించాలని కోరారు. విశాఖపట్నం కు చెందిన మరో దాత ఎంపర్ల ఈశ్వర నాయుడు రూ. 1,00,116/- విరాళాన్ని అందజేసి ప్రతీ ఏడాది తమ పేరున అక్టోబర్ 16 తేధీన అన్నదానం జరిపించాలని దేవస్థానం ఏఈఓ పాలంకి జగ్గారావును కోరారు. దాతలను అభినందించి పాలంకి జగ్గారావు సత్యదేవుని ఫొటో, ప్రసాదం అందజేశారు.



## సత్యదేవున్ని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి



అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు - 1. శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారిని శనివారం రాజ్యసభ సభ్యులు, మాజీ టీటీడీ చైర్మన్ వై. వి సుబ్బారెడ్డి దర్శించుకున్నారు. ఆలయం వద్ద ఆయనకు ఆలయ అర్చకులు ఇంద్రగంటి సుధీర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన మీదునూరి మురళీ కృష్ణంరాజు ఆయనను ఆలయానికి తోడ్కొని వచ్చారు. ఈసందర్భంగా వై.వి సుబ్బారెడ్డి ప్రధానాలయంలో సత్యనారాయణ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శణం అనంతరం ఆస్థాన వేధ పండితులు మహాదాశీర్వచనంతో వేధాశీస్సులు అందజేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ గంటా విష్ణు స్వామివారి శేష వస్త్రం, ప్రసాదం అందజేశారు. సుబ్బారెడ్డి వెంట నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు, వాసిరెడ్డి జమీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పునరావాస కేంద్రంలో అల్పాహార పంపిణీ

"90 కుటుంబాలకి చెందిన 210 కి పునరావాసం






**రాజమహేంద్రవరం, ఆగస్టు 01 :** గోదావరి వరదల నేపథ్యంలో రాజమహేంద్రవరం అర్బన్ మండలంలోని ఏసీ గార్డెన్స్ మున్సిపల్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి చేరుకున్న వరద బాధితులకు శనివారం ఉదయం అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ప్రస్తుతం 90 కుటుంబాలకు చెందిన 210 మంది బాధితులు పునరాశి యంత్రంలో ఉన్నారని రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్ శివరాముడు తెలిపారు. పునరావాస కేంద్రాన్ని రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్. శివరాముడు పరిశీలించి, అక్కడ కల్పిస్తున్న సదుపాయాలు, తాగునీరు, పారిశుధ్యం, ఆహార పంపిణీ తదితర అంశాలను సమీక్షించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇదిలా ఉండగా, బొబ్బిలిలంక--ములకలంక గ్రామాల మధ్య ప్రజల రాకపోకల కోసం ఏర్పాటు చేసిన పడవ సేవలను మళ్లీ ప్రారంభించారు. తొలి ప్రయాణం సురక్షితంగా ములకలంక గ్రామానికి చేరుకుందని, ప్రస్తుతం వరద ఒత్తిడి పడవ రాకపోకలకు అనుకూలంగా ఉందని అధికారులు వెల్లడించారు. రాజమహేంద్రవరం అర్బన్ తహసీల్దార్ రంజిత్ కుమార్ తదితర అధికారులు పునరావాస చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

## తుదిదశకు చేరిన 50 ఎం.ఎల్.డి ఎస్టీపీ ప్లాంట్ పనులు

**రాజమహేంద్రవరం, ఆగస్టు 01 :** : పవిత్ర గోదావరిని కాలుష్యం బారి నుంచి కాపాడాలని కోరుతూ తాను ఆనాడు 46 రోజులు చేసిన నిరవధిక దీక్ష ఫలితంగా మురికినీటి శుద్ధి కర్మాగారం (సివరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ -ఎస్టీపీ) వచ్చిందని గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ టి.కె.విశ్వేశ్వర రెడ్డి ఆనందం వ్యక్తం చేసారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హుకుం పేట ఆవ దగ్గర కొత్తగా నిర్మాణంలో ఉన్న 50.6 ఎం.ఎల్.డి సామర్థ్యం గల మురుగు నీటి శుద్ధి కర్మాగారం ఎస్టీపీ ప్లాంట్ ని గోదావరి పరిరక్షణ సమితి సభ్యులతో కల్సి మీడియా ప్రతినిధులను వెంటబెట్టుకుని శనివారం ఉదయం అయన సందర్శించారు. అక్కడి నిర్మాణాలను పరిశీలించారు. ఈసందర్భంగా విశ్వేశ్వర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పవిత్ర గోదావరి నదిని పరిరక్షించాలని తపనతో గోదావరి పరిరక్షణ సమితి స్థాపించి ఉదయం 6 గంటల నుంచి రాత్రి 6 గంటల వరకు వరకు 46 రోజుల పాటు నిరవధిక నిరాహార దీక్ష చేసానని గుర్తుచేశారు. అప్పట్లో పర్యావరణ వేత్త రాజేంద్ర సింగ్ వచ్చి అన్నీ పరిశీలించి ప్రతిపాదనలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అందజేశారని దాంతో నమామి గోదావరి కింద గోదావరి నది పరిరక్షణకు ఇచ్చిన రూ 54 కోట్లు మంజూరు చేసారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వాల్సి వస్తే, అప్పటి ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డిదగ్గరకు వెళ్లి అడిగిన వెంటనే మ్యాచింగ్ గ్రాంట్ రూ 34 కోట్లు మంజూరు చేసారని, ఇంకా రూ 7 కోట్లు అవసరం కావడంతో మున్సిపల్ కార్పొరేషన్ రూ 7 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 95 కోట్ల రూపాయలతో 2024 ఫిబ్రవరిలో ఎస్టీపీ 50.6 ఎం.ఎల్.డి ప్లాంట్ నిర్మాణం ప్రారంభించారని అయన వివరించారు. రెండేళ్లలో శరవేగంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం పూర్తిచేసి, తుది మెరుగులు దిద్దుతున్నారని ఆయన చెప్పారు. గతంలో నిర్మించిన 30 ఎం.ఎల్.డి ప్లాంట్ కూడా పనిచేస్తోందని దానికి అదనంగా కొత్త ప్లాంట్ వచ్చిందని చెప్పారు. వచ్చే నెల నుంచి మురికి నీటి శుద్ధి కర్మాగారం పని ప్రారంభించి, రాజమండ్రి లోని మురుగు కాలువల నుండి వచ్చే మురికి నీటిని శుద్ధి చేయడం ప్రారంభిస్తుందని విశ్వేశ్వర రెడ్డి ఆనందం వ్యక్తంచేసారు. శుద్ధిచేసిన నీటిని ధవళేశ్వరం దగ్గర గోదావరిలో కలుపుతారని, శుద్ధిచేసినపుడు వచ్చే వ్యర్థాలను ఎరువుగా మార్చి కడియం నర్సరీలు వినియోగిస్తారని అయన తెలిపారు.

## విజయవాడ మలబార్ గోల్డ్ - డైమండ్స్‌లో "వెండి ఆభరణాల ప్రదర్శన"

**జూన్ 13 నుండి జూన్ 22 వరకు**




విజయవాడ,జూన్ 13: ప్రముఖ అంతర్జాతీయ జ్యువెలరీ రిటైల్ బ్రాండ్ 'మలబార్ గోల్డ్ ఉ డైమండ్స్' విజయవాడ షోరూమ్‌లో "వెండి ఆభరణాల ప్రదర్శన" (సిల్వర్ ఎగ్జిబిషన్) ఘనంగా ప్రారంభమైంది. 2026 జూన్ 13 నుండి జూన్ 22 వరకు ఈ ప్రత్యేక ప్రదర్శన కొనసాగనుంది. ఈ ప్రదర్శనను ముఖ్య అతిథులు, మలబార్ గోల్డ్ ఉ డైమండ్స్ మేనేజ్‌మెంట్ టీమ్ సభ్యులు మరియు శ్రేయోభిలాషుల సమక్షంలో వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం మార్కెటింగ్ మేనేజర్ ఖాసీమ్ మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో భాగంగా అత్యంత ఆకర్షణీయమైన వెండి ఆభరణాలు మరియు వెండి వస్తువులను వినియోగదారుల కోసం అందుబాటులో ఉంచామన్నారు. ఈ ప్రదర్శన కాలంలో కొనుగోలు చేసే వినియోగదారుల కోసం సంస్థ ప్రత్యేక తగ్గింపులను ప్రకటించింది.వెండి సామాగ్రి: వెండి సామాగ్రిపై 25% వరకు తగ్గింపు లభిస్తుందని తెలిపారు. వెండి ఆభరణాల ఎంఆర్పీ విలువపై 10% వరకు తగ్గింపు పొందవచ్చునన్నారు. ఈ ఆఫర్లు కేవలం జూన్ 13 నుండి జూన్ 22, 2026 వరకు మాత్రమే ఉంటాయన్నారు. మలబార్ గోల్డ్ ఉ డైమండ్స్ తమ నిబద్ధతలో భాగంగా వినియోగదారులకు 12 రకాల న్యాయమైన వాగ్దానాలను (ఖాతీశీఎఅంవం) అందిస్తోంది. అందులో ముఖ్యమైనవి: ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టిక. ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ (లైఫ్‌టైమ్ ఫ్రీ మెయింటెనెన్స్). పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ ఉంటుదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐతీ డాక్టర్ అర్చన మాధురి,డాక్టర్ పి.ప్రవీణా,ఆర్.వి.లక్ష్మీ,వి హరిత,కె.కిరణ్మయి,మలబార్ గోల్డ్ ఉడైమైడ్స్ సలహా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న బత్తుల



కోరుకొండ ఆగస్టు1 (జి ఎస్ బి వార్త) ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' (భోగాపురం గ్రీన్ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్) ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుంది. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా జరుగుతున్న ఈ చారిత్రక ప్రారంభోత్సవ వేడుకలో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఈ అంతర్జాతీయ విమానాశ్రయం ఒక మైలురాయిలా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వ హయాంలో అతి తక్కువ కాలంలోనే ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ ప్రాజెక్టు పూర్తి కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' (భోగాపురం గ్రీన్ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్) ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుంది. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా జరుగుతున్న ఈ చారిత్రక ప్రారంభోత్సవ వేడుకలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఈ అంతర్జాతీయ విమానాశ్రయం ఒక మైలురాయిలా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వ హయాంలో అతి తక్కువ కాలంలోనే ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ ప్రాజెక్టు పూర్తి కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.

## సామర్లకోట-చింతూరు మధ్య రైల్వే లైన్ ప్రతిపాదన




గోకవరం. జీఎస్ బీ వార్త ఆగస్టు 1: రాష్ట్రంలో కీలకంగా ఉన్న ఏజెన్సీ ప్రాంతాల మీదుగా రైల్వే సౌకర్యాన్ని కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రతిపాదనలను కేంద్ర రైల్వే శాఖ ముందుంచింది. కాకినాడ జిల్లా సామర్లకోట నుంచి పోలవరం జిల్లా చింతూరు వరకు సుమారు 150 కిలోమీటర్ల పొడవున కొత్త రైల్వే లైన్ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఈ లైన్ జగ్గంపేట, రంపచోడవరం, మారేడుమిల్లి వంటి ఏజెన్సీ ప్రాంతాల మీదుగా నిర్మితమైతే గిరిజన ప్రాంతాల అభివృద్ధితో పాటు పర్యాటకం, పారిశ్రామిక రంగం, సరకు రవాణాకు విశేష ఊతం లభిస్తుందని ప్రభుత్వం వివరించింది.

## ఏపీలో సర్పంచ్ ఎన్నికలపై బిగ్ అప్డేట్

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 6న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కీలక సమావేశం నిర్వహించ నున్నారు. ఈ సమావేశంలో వార్డుల విభజన, కోర్టు కేసుల స్థితి, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ముందుగా మున్సిపల్ ఎన్నికలు, అనంతరం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, చివరగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమాచారం. అన్ని ఎన్నికలను అక్టోబర్‌లోపు పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయి.

# అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం

## బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ.



**రాజమహేంద్రవరం, ఆగస్టు 1** : సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహస్వామి, శ్రీకూర్మం కూర్మనాధస్వామి, పైడితల్లి అమ్మవారికి నమస్కారం. ఏపీ అభివృద్ధికి, స్వర్ణాంధ్ర విజన్ సాకారానికి ఇవాళ చాలా ముఖ్యమైన రోజు. విమానాశ్రయం ప్రారంభోత్సవం సహా మొత్తంగా రూ. 18 వేల కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. అభివృద్ధిలో రికార్డులు సాధించడమే కాదు... థింసా నృత్యంతో గిన్నిస్ రికార్డు సృష్టించడం సంతోషంగా ఉంది. 13 వేల మందికి పైగా గిరిజన మహిళలు థింసా నృత్యంతో రికార్డులు సృష్టించిన వారికి అభినందనలు. అల్లూరి సీతారామరాజు నడయాడిన నేల ఇది.. గిరిజనుల హక్కుల కోసం అల్లూరి తన ప్రాణాలను అర్పించారు. అల్లూరి పేరుతో భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఉత్తరాంధ్ర యువత అభివృద్ధికి ఈ ఎయిర్ పోర్టు ఓ రన్ వేలా, ఓ లాంచ్ ప్యాడ్ లా పని చేస్తుంది. గతంలో ఎయిర్ పోర్టులకు ఓ కుటుంబం పేర్లు మాత్రమే ఉండేవి... కానీ మేం వచ్చాక ఆ పద్ధతిని మార్చాం. అయోధ్యలో వాల్మీకి పేరుతో, పంజాబ్ లో సంత్ రవిదాస్ పేర్లతో ఎయిర్ పోర్టులను ఏర్పాటు చేశాం. భోగాపురంలో అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని నిర్ణయించాం. అల్లూరి సేవలు నిత్యం స్మరించుకునేలా ఆయన పేరు పెట్టాం. గతంలో 74 ఎయిర్ పోర్టులు ఉండేవి.. కానీ ఇప్పుడు 166 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. ఇప్పుడు చిన్న చిన్న పట్టణాల నుంచి విమానయాన సేవలు అందుతున్నాయి. ఉడాన్ పథకం ద్వారా తొలిసారి విమానం ఎక్కే అవకాశం చాలా మందికి లభించింది. స్మోక్ ఎయిర్ పోర్టు మోడల్ కాశీ నుంచి అమృత్ సర్ వరకు విస్తరించింది... దీని వల్ల 25 దేశాలకు ఎయిర్ కనెక్టివిటీ సాధించారు... పంజాబ్ కు అభినందనలు డబుల్ ఇంజిన్ సర్కార్ ఉండేలా ప్రజలు ఆశీర్వదించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్డీఏ టీమ్ రెండింతల వేగంతో అభివృద్ధి చేస్తోంది. కోస్టల్ ఎకానమిక్ కారిడార్ అభివృద్ధి చేస్తూ బ్లూ ఎకానమీని బలోపేతం చేస్తున్నాం. విశాఖ నుంచి కృష్ణపట్నం వరకు ఉన్న పాత పోర్టులను ఆధునీకరిస్తున్నాం. మూలపేట, రామాయపట్నంలో కొత్త పోర్టులను అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ-రాయపూర్ ఎక్స్ ప్రెస్ వే ద్వారా అభివృద్ధి చేస్తున్నాం.. జాతీయ రహదారులతో వేగం పెంచుతున్నాం. రూ. 1 లక్ష కోట్ల ఖర్చుతో రైల్వే కనెక్టివిటీ పనులు జరుగుతున్నాయి.. వివిధ పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానం చేస్తున్నాం. 70కు పైగా రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. పీఎం గతి శక్తి-మాస్టర్ ప్లాన్ ద్వారా రైలు, పోర్టు, ఎయిర్ పోర్టుల అభివృద్ధి చేస్తున్నాం. ఆధునిక లాజిస్టిక్ నెట్ వర్క్ ద్వారా రైతులకు, పారిశ్రామిక వేత్తలకు మరింత ఉపయోగం ఉంటుంది. భవిష్యత్తును ఆలోచించి దానికి అనుగుణంగా ముందుకు సాగుతుంది. సాఫ్ట్వేర్, ఐటీ, టెక్ రంగాల్లో ఇక్కడి యువతకు మంచి టాలెంట్ ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే విశాఖలో సెమీ కండక్టర్ వంటి ఫ్యూచరిస్టిక్ ప్లాంట్ ను శంకుస్థాపన చేశాం. సీఎం చంద్రబాబు నేతృత్వంలో సాఫ్ట్ వేర్ రంగంలోనే కాకుండా.. మాన్యుఫాక్చరింగ్ రంగంలోనూ అభివృద్ధి జరుగుతుంది... యువతు ఉపాధి లభిస్తుంది. అభివృద్ధికి కావాల్సిన ఎకో సిస్టంను ఏర్పాటు చేసేందుకు మేం సహకరిస్తున్నాం. సీఎం చంద్రబాబు రాత్రి పగలు కష్టపడి చేస్తున్న కృషి వల్లే ఏపీకి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. సెమీ కండక్టర్ పరిశ్రమతో పాటు.. ఏఐ ఇన్ఫ్రా, డేటా సెంటర్లు వస్తున్నాయి. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది... అలాగే చాలా అంతర్జాతీయ కంపెనీలు పెట్టుబడులు పెట్టబోతున్నాయి. ఇవన్నీ ఏపీ యువతతోపాటు.. దేశంలోని యువతకు ఉపాధి లభించబోతోంది. నక్కపల్లిలో కేంద్ర ప్రభుత్వం అతి పెద్ద ఫార్మా పార్క్ ఏర్పాటుకు సహకారం అందిస్తుంది... దేశంలో ఏపీ ప్రముఖ ఫార్మా హబ్ కానుంది. రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ. 5 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఏపీ అభివృద్ధి కోసం ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రాత్రి-పగలు కష్టపడి డబులింజన్ సర్కార్ పని చేస్తుంది. ఏపీలో అభివృద్ధిలో చాలా వేగంగా పని చేస్తుంది. గత 3 ఏళ్ల పర్యటనల్లో నేను రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాను. ఏపీ అభివృద్ధి యాత్రలో ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని విశాఖ ఎకనమిక్ రీజియన్ కీలకం కానుంది. విశాఖ ఎకనమిక్ రీజియన్ ఆసియా ఖండంలో అతి ముఖ్యమైన కేంద్రంగా మారబోతోంది... దీనికి అన్ని రకాల చర్యలు కేంద్రం తీసుకుంటోంది. పెట్టుబడుల నుంచి ఉపాధి అనేది ఎన్డీఏ లక్ష్యం. ప్రభుత్వ పరంగా దీనికి చర్యలు తీసుకుంటున్నాం. పెట్టుబడులు పెరిగితే.. ఉత్పత్తి పెరుగుతుంది.. ఉత్పత్తి పెరిగితే ఎగుమతులు పెరుగుతాయి.. ఎగుమతులు పెరిగితే ఉపాధి పెరుగుతుంది. అప్పుడు ప్రజల జీవితాలు మెరుగవుతాయి. ఇవాళ ఏపీలో శ్రీకారం చుట్టిన ప్రాజెక్టులన్నీ స్వర్ణాంధ్ర-వికసిత్ భారత్ సంకల్పాన్ని నెరవేరుస్తాయి.

# లబ్ధిదారులకు సకాలంలో పింఛన్ల పంపిణీ : కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, ఆగస్టు 01** : అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సామాజిక భద్రత పింఛన్లు సక్రమంగా అందేలా పంపిణీ ప్రక్రియను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. శనివారం ఉదయం రాజమహేంద్రవరం నగరంలోని గోపాలనగర్ పుంత ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. ఎక్కడా జాప్యం లేదా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులకు తగిన సూచనలు చేశారు. సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఆధార్ కార్డు పరిశీలన అనంతరం ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఖీ=హ) ద్వారా ధృవీకరించి పింఛన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, ఇతర పింఛన్ లబ్ధిదారులతో కలెక్టర్ ఆప్యాయంగా ముచ్చటించి వారి ఆరోగ్యం, సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా పింఛన్ సక్రమంగా అందుతోందా, ఎంత మొత్తం వస్తోంది, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. పింఛన్లు తమ జీవనానికి ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని పలువురు లబ్ధిదారులు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమానికి వారు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ఉదయం 6 గంటల నుంచే సచివాలయ సిబ్బంది మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పారదర్శకంగా పింఛన్లను పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం మంచి లక్ష్యంతో అందిస్తున్న ఈ పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. జిల్లాలో మొత్తం 2,67,217 మంది లబ్ధిదారులు ఉండగా, మధ్యాహ్నం వరకు 2,32,118 మందికి రూ.101.71 కోట్లు ఇంటి వద్దనే పంపిణీ చేసినట్లు తెలిపారు. మొత్తం పంపిణీ చేయాల్సిన మొత్తం రూ.118.80 కోట్లు అని వెల్లడించారు. సాయంత్రానికల్లా శతశాతం పింఛన్ల పంపిణీ పూర్తయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంసి సెక్రటరీ శైలజవల్లి, మున్సిపల్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వరద సహాయక చర్యలకు విజయవాడ నుంచి చేరిన NDRF బృందం



**రాజమహేంద్రవరం, ఆగస్టు 01** : గోదావరి వరదల నేపథ్యంలో సహాయక, పునరావాస కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి విజయవాడ నుంచి 26 మంది సభ్యులతో కూడిన జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (NDRF) బృందం రాజమహేంద్రవరం చేరుకుందనీ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రస్తుతం ఈ బృందం రాజమహేంద్రవరం వద్ద మోహరించబడిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల తరలింపు, అత్యవసర సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాల్లో ఈ బృందం పనిచేస్తుందని ఆమె పేర్కొన్నారు. (NDRF) బృందానికి కమాండ్ ఆఫీసర్‌గా ఇన్‌స్పెక్టర్ దీపక్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అవసరమైన సందర్భాల్లో జిల్లా యంత్రాంగం, పోలీసు, అగ్నిమాపక, వైద్య శాఖలతో సమన్వయం చేసుకుంటూ సేవలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి విజ్ఞప్తి చేశారు. అర్బన్ తహసిల్దార్ రంజిత్ కుమార్ గోదావరి నది పరివాహక ప్రాంతాలను అనేత సభ్యులతో కలిసి పరిశీలించడం జరిగింది.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.